FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :185 | ఎడిటర్ : పెనగొండ సతీష్ | పేజీలు : 08, | వెల. 5రూ/ | బుధవారం- 25 - ఫిబ్రవరి - 2026

## పులివెందులలో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన జగన్



భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యల స్వీకరణ

నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొననున్న మాజీ సీఎం

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

అమరావతి : వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పర్యటన ప్రారంభించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. ఇందులో భాగంగా ఆయన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. (మంగళవారం) పులివెందుల చేరుకున్న జగన్‌కు పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించి మిగతా..2లో

## ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్



'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్

16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్

నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్

దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో ₹27 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు

₹36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు స్వాధీనం

హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో, దేశంలోని 16 రాష్ట్రాల్లో విస్తరించిన అతిపెద్ద సైబర్ నేరాల ముఠా గుట్టురట్టు చేశారు. పెట్టుబడులు, ట్రేడింగ్, 'డిజిటల్ అరెస్ట్' వంటి మోసాలతో అమాయక ప్రజల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న మిగతా..2లో

## "మేం తట్టి లేపితేనే లెవ్వులా?"..

## రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు



- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది.వరంగల్

## జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా

# అక్రిడిటేషన్ కార్డులివ్వాలి...

- రెండు బడ్జెట్లలో జర్నలిస్టులకు రూపాయి కేటాయించని ప్రభుత్వం...
- జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వం భరించాలి....
- ఫ్రీ హెల్త్ స్కీమ్ నిలిచిపోయిందా..? జర్నలిస్టుల సంక్షేమం ఎక్కడ..?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆగ్రహం



వరంగల్//ఫిబ్రవరి 24(ఆకాంక్ష ) : రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల చూపుతున్న వైఖరిని తీవ్రంగా ఖండించారు.తాము అధికారంలో ఉన్న సమయంలో ఉద్యోగులతోపాటు జర్నలిస్టుల కోసం ఫ్రీ హెల్త్ స్కీమ్‌ను అమలు చేశామని హరీష్ రావు గుర్తుచేశారు. ఉద్యోగుల నుంచి కేవలం ఒక శాతం కంట్రిబ్యూషన్ తీసుకొని ఆరోగ్య సేవలు అందించామని, జర్నలిస్టులకు అయితే పూర్తిగా ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మాత్రం జర్నలిస్టులను చూసినా విసుక్కుంటోందని, వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. మిగతా..2లో

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వాస్తవాలన్నీ ప్రజల

# ముందుంచుతాం

హైదరాబాద్ పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ మొక్కులు చెల్లించుకున్నారు.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయాన్ని సందర్శించారాయన.



హైదరాబాద్: భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మీ ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గోల్డెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి మిగతా..2లో

# రెండు నెలల శిశువును కట్టెల పొయ్యిలో వేసిన కన్నతల్లి...

## మానవత్వాన్ని మింగేసిన దారుణ ఘటన...




హైదరాబాద్//ఫిబ్రవరి24(ఆకాంక్ష ) : హైదరాబాద్ దుండిగల్ బౌరంపేట ప్రాంతంలో మానవత్వాన్ని కలచివేసే అమానుష ఘటన వెలుగుచూసింది. తన గర్భంలో నవ మసాలు మోసి జన్మనిచ్చిన రెండు నెలల పసికందును కన్నతల్లే కట్టెల పొయ్యిలో పడేసి ప్రాణాలు తీసిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.కఠిన నిర్దయగా ప్రవర్తించిన ఆ తల్లి చర్యలు సమాజాన్ని తలదించుకునేలా చేశాయి. మానవత్వం ఎంత దిగజారిందో ఈ ఘటన మరొకసారి గుర్తు చేసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారండ బౌరంపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో పనిమనిషిగా పని చేస్తున్న మహిళ తన భర్తతో కలిసి నివసిస్తోంది. వారు బీహార్ రాష్ట్రానికి చెందినవారని గుర్తించారు. జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలసవచ్చిన ఈ కుటుంబం రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. వారికి రెండునెలల క్రితం ఓ కుమారుడు జన్మించాడు. ఆ శిశువు తరచూ ఏడుస్తూ ఉండటం వల్ల తల్లి మానసికంగా అసహనానికి గురైనట్లు సమాచారం.అయితే తల్లితనం అంటే ప్రేమ, మమకారం, సంరక్షణ అనే భావాలు కరిగిపోయి అమానుషత్వానికి దారి తీసిన ఈ ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసింది. మంగళవారం ఉదయం శిశువు నిరంతరం ఏడుస్తూ ఉండటంతో కోపోద్రిక్తురాలైన తల్లి అఘాయిత్యానికి పాల్పడింది. మొదటగా ఆ బాలుడి చేతులు, కాళ్లు బిగించి కట్టేసింది. తరువాత అతను మళ్లీ ఏడవకుండా నోటిలో గుడ్డ కుక్కింది. అనంతరం ఇంటి బయట ఉన్న కట్టెల పొయ్యిలో ఆ పసికందును పడేసింది.ఆ సమయంలో పొయ్యిలో మంటలు ఇంకా వెలుగుతూనే ఉండడంతో శిశువు తీవ్రంగా కాలిపోయాడు. కొంతసేపటికి పొగ వాసన, చిన్నారి కేకలు వినిపించడంతో చుట్టుపక్కల వారు అనుమానం వ్యక్తం చేశారు. ఇంటి వద్దకు చేరుకున్న వారు పొయ్యి దగ్గర పరిస్థితిని చూసి షాక్‌కు గురయ్యారు. వెంటనే శిశువును బయటకు తీసి ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే అతను తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ప్రాథమిక విచారణలోనే తాను కోపంతో ఆ పని చేసినట్లు ఆమె ఒప్పుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న వారు ఈ సంఘటనపై కన్నీళ్లు పెట్టుకున్నారు. పసికందు ఏడిస్తే ఓదార్చాలిడ కానీ ఇలా ప్రాణాలు తీయడం మానవత్వానికి మచ్చ" అని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు "ఆ చిన్నారి ఏ తప్పు చేశాడుడ? తల్లే ఇలా చేస్తే సమాజం ఎలా ముందుకు సాగుతుంది?" అంటూ ప్రశ్నించారు.మానసిక ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, ఒంటరితనం వంటి అంశాలు కొన్నిసార్లు వ్యక్తులను నియంత్రణ కోల్పోయేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఎంత కష్టం వచ్చినా శిశువు ప్రాణం తీసే స్థాయికి దిగజారడం సమాజానికి ప్రమాదకర సంకేతమని వారు హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులలో సహనం, అవగాహన, మానసిక ఆరోగ్యంపై దృష్టి అవసరమని సూచిస్తున్నారు.పోలీసులు ఈ ఘటనపై హత్య కేసు నమోదు చేసి, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. బాలుడి తల్లిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. వలస కార్మికుల పరిస్థితులు, వారి మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కూడా అధికారులు భావిస్తున్నారు.ఈ దారుణం కేవలం ఒక కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికే హెచ్చరికగా నిలిచింది. పసికందు నవ్వు వినిపించాల్సిన ఇంట్లో మంటలు, కేకలు వినిపించడం మానవత్వం ఎక్కడికి పోతుందో ప్రశ్నించేలా చేసింది.

## రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా

# అమెరికాతో ట్రేడ్ డీల్

- యుద్ధ నిర్ణయం రాజకీయమే కానీ సైనికులది కాదని వ్యాఖ్య
- ఇండో, యూఎస్ ట్రేడ్ ఒప్పందం రైతులకు వ్యతిరేకమని ఆరోపణ
- పార్లమెంట్‌ను పక్కన పెట్టి ట్రంప్‌తో మోదీ డీల్ చేశారంటూ విమర్శ
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదని ఆవేదన



ఢిల్లి : యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.

### ప్రధాని స్పందించలేదు: రాహుల్

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన మిగతా..2లో

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు



- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి : తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు.

# ఖాకీకి న్యాయం ఎక్కడ.....?

- ఆరు ఏళ్లలో రావాల్సిన ప్రమోషన్లు.. 12 ఏళ్లు గడిచినా శూన్యం....
- కొన్ని చోట్ల జూనియర్లకు సెల్యూట్ చేయాల్సిన పరిస్థితి...
- 2012 బ్యాచ్ ఎస్సైల పదోన్నతులపై 317 జీవో ప్రభావం..
- సీనియార్టీ గందరగోళంలో 65 మంది ఎస్సైలు నిరీక్షణ...





తెలంగాణబ్యూరో//ఫిబ్రవరి 24(ఆకాంక్ష ) : ఖాకీ యూనిఫాం ధరించిన పోలీసు అధికారులే న్యాయం కోసం తలుపులు తట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కొంత మంది 2012 బ్యాచ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్సైలు) గత ప్రభుత్వ కాలంలో అమలులోకి వచ్చిన 317 జీవో కారణంగా తీవ్ర అన్యాయానికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియమాల ప్రకారం ఆరేళ్లలో రావాల్సిన పదోన్నతులు పుష్కర కాలం గడిచినా రాకపోవడంతో ఎంతో మంది నిరాశలో మగ్గుతున్నారు. తమతో పాటు ఎంపికైన కొందరికి, తక్కువ సీనియార్టీ ఉన్న జూనియర్లకూ పదోన్నతులు రావడం వల్ల అదే బ్యాచ్‌కు చెందిన కొందరు ఎస్సైలు తమ జూనియర్లకే సెల్యూట్ చేయాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్రంలో జోన్ల పునర్వ్యవస్థీకరణతో పాటు 317 జీవో అమలు పోలీస్ శాఖలో సీనియార్టీ క్రమాన్ని పూర్తిగా గందరగోళానికి గురి చేసిందని పలువురు వాపోతున్నారు. గతంలో ఐదో జోన్ పరిధిలో ఉన్న కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలు ఉండగా, కొత్తగా మల్టీజోన్ వ్యవస్థ తీసుకు రావడంతో కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట్, మెదక్ జిల్లాలు మల్టీజోన్-1 పరిధిలో చేరాయి. ఈ మార్పుల నేపథ్యంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన అధికారులను సీనియార్టీ జాబితాలో ముందుకు చేర్చడంతో 2012 బ్యాచ్‌కు చెందిన కొంతమంది ఎస్సైలు ప్రమోషన్ అవకాశాలు కోల్పోయారు.2012లో ఐదో జోన్ నుంచి మొత్తం 146 మంది ఎస్సైలు పోలీస్ శాఖలో చేరారు. వారిలో 2021లో 46 మందికి ఇన్స్పెక్టర్‌గా పదోన్నతులు లభించాయి. తర్వాత జోన్ల పునర్వ్యవస్థీకరణ అనంతరం మరో 35 మందికి ప్రమోషన్ ఇచ్చారు. అదే సమయంలో 2014 బ్యాచ్‌కు చెందిన వారికి కూడా ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి కల్పించారు. అయితే 65 మంది ఎస్సైలు మాత్రం ఇప్పటికీ పదోన్నతికి నోచుకోకుండా అదే స్థాయిలో కొనసాగుతున్నారు.ఒకే బ్యాచ్‌లో ఎంపికైన సహచరులలో కొందరు ఇన్స్పెక్టర్లుగా పదోన్నతులు పొంది తమపై అధికారులుగా రావడం వల్ల మానసికంగా చాలా అవమానకరంగా అనిపిస్తోందని పలువురు ఆవేదన చెందుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.గతంలో కలసి విధులు నిర్వహించిన సహచరులకే ఇప్పుడు సెల్యూట్ చేయాల్సి వస్తోందని తమ సేవలకు తగిన గౌరవం దక్కడం లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సీనియార్టీ వ్యవస్థ చాలా ముఖ్యమైందని, దానిలో ఏర్పడిన ఈ అసమానత తమ కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతోందనే చర్చ జరుగుతోంది.

## ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం

## మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు

- భక్తులకు అన్ని రకాల సదుపయాలు కల్పిస్తామంటున్న కలెక్టర్
- రానున్న భక్తులపై భారీ అంచనాలు



అమరావతి : దేశంలోని ప్రధాన శక్తి ఆలయాల్లో ఒకటైన విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 6 నుంచి మూడు రోజులపాటు కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో శీనానాయక్ సంబంధిత అధికారులు, పండితులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంపై భారీ అంచనాలు మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

### రెండు నెలల శిశువును కట్టెల పొయ్యిలో వేసిన కన్నతల్లి...

శిశువు అంటే ప్రేమ, రక్షణ, ఆశడ కానీ ఈ ఘటనలో ఆ విలువలన్నీ బూడిదయ్యాయి.చివరగా, ఈ సంఘటన ప్రతి ఒక్కరినీ ఒక్కసారి ఆలోచించుకునేలా చేస్తోంది. మనం ఎంత బిజీగా ఉన్నా, ఎంత ఒత్తిడిలో ఉన్నా, మనుష్యత్వాన్ని మరిచిపోవద్దనే బోధను ఈ దారుణం అందిస్తోంది. పసిప్రాణాన్ని కాపాడాల్సిన చేతులే దాన్ని నాశనం చేసిన ఈ ఘటన సమాజానికి మచ్చగా నిలిచిపోయింది.

### ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు?: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

రైతుబంధు ఇచ్చే తెలివి, రుణమాఫీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేవని దుయ్యబట్టారు. కనీసం రైతులు పండించిన జొన్న, పత్తి పంటలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇంత బాహాటంగా అవినీతికి పాల్పడుతుంటే ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన నిలదీశారు.

### పులివెందులలో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన జగన్

వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రికి ఆయన అక్కడే బస చేయనున్నారు. పర్యటనలో భాగంగా రేపు (బుధవారం) ఉదయం 9:30 గంటలకు జగన్ వేంపల్లి మండలం నందిపల్లి గ్రామానికి వెళ్తారు. అక్కడ నూతనంగా నిర్మించిన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం పులివెందులకు తిరిగి వచ్చి, మధ్యాహ్నం మరోసారి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికే ఈ పర్యటన చేపట్టారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

### డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు. రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం : మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. జైలు నుంచి తప్పించుకుని : 1988లో ఆదిలాబాద్ జైలు నుంచి మల్లా రాజిరెడ్డి తప్పించుకున్నారని అక్కడ మంగీ సారథ్యంలో ఈయన పనిచేసినట్లు డీజీపీ తెలిపారు. గడ్చిరోలిలో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన రాజిరెడ్డి 1987లో దండకారణ్య కమిటీ తొలి కార్యదర్శిగా ఎదిగి 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. 2001లో సౌత్, వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా రాజిరెడ్డిని నియమించారని, 2007లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా, 2007లో కేరళలో అరెస్టై, 2009లో విడదల్యాయక మళ్లీ అజ్ఞాతవాసం బాట పట్టినట్లు వివరించారు. 2010-16 మధ్య సీవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, 2017లో ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి, 2022 నుంచి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారని వెల్లడించారు. "మేం ప్రజల సమస్యలపై వారి తరపున కలిసి పనిచేస్తాం. పార్లమెంటరీ వ్యవస్థలోకి వెళ్లాలనేది మా ఉద్దేశం కాదు. ప్రజల సమస్యలపై జరిగే పోరాటాలను సంఘటితం చేయడం కోసం చట్ట పరిధిలో పనిచేయాలని లోతుగా ఆలోచించాం. అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలబడతామని హామీ ఇస్తున్నాం. మావోయిజం మాత్రం ఎప్పటికీ ముగిసిపోదు. ప్రపంచవ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" -మల్లా రాజిరెడ్డి తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90 లక్షల నగదు బహుమతిని చెక్కుల రూపంలో చెల్లిస్తారు. అలాగే తెలంగాణ పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తామని డీజీపీ తెలిపారు.

### జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో వాస్తవాలన్నీ ప్రజల ముందుంచుతాం

ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

### మేం తట్టి లేపితేనే రివ్యూలా?'.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. "మేము క్షేత్రస్థాయికి వచ్చి తట్టి లేపితేనే ముఖ్యమంత్రి నిద్ర లేస్తున్నారని... మేము ప్రాజెక్టులను విజిట్ చేసిన వెంటనే ఆయన రివ్యూలు నిర్వహిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును హరీశ్ రావు ఎండగట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, ఒక్క ఎకరా భూమిని కూడా సేకరించలేదని, కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. దేవాదుల తమకు మొదటి ప్రాధాన్యత అని చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేదని, కేవలం డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పేదల ఆరోగ్యం కోసం కేసీఆర్ 'హెల్త్ సిటీ' నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' కలలు కంటున్నారని హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను అటకెక్కించారని ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, ఏడాదిన్నరగా గుండె ఆపరేషన్లు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము ఏర్పాటు చేసిన మూడు ఆక్సిజన్ ప్లాంట్లలో ప్రస్తుతం ఒక్కటి కూడా పనిచేయకపోవడం ఈ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పాలనలో విఫలమైన ప్రభుత్వంపై ఇకనుంచి రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. "రెండేళ్లు ఓపిక పట్టాం.. ఇక గల్లా పట్టి అడుగుతాం" అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీలో కెమెరాలు తిప్పకుండా, మైకులు కట్ చేయకుండా తమతో చర్చించే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అభివృద్ధి పనుల్లో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్షలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

### కేరళ పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్- 3 ప్రకారం, కేరళ రాష్ట్రం తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఈ ప్రక్రియను చేపడతారు. కేరళ శాసనసభ అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి సిఫారసుతో పార్లమెంట్ లో కేరళ పేరు మార్పు బిల్లు- 2026ను ప్రవేశపెడుతుంది' అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవానికి కేరళ పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ 2024 జూన్ 24న కేరళ శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. "మలయాళం భాషలో రాష్ట్రం పేరు 'కేరళం'. 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డాయి. కేరళ పిరవి దినం కూడా నవంబర్ 1నే జరుగుతుంది. వాస్తవానికి స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే మలయాళం మాట్లాడే వారందరికీ కలిపి 'ఐక్య కేరళం' కావాలనే డిమాండ్ బలంగా ఉండేది. అయితే రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో మాత్రం 'కేరళ' అని నమోదు చేశారు. అందుకే ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం" అని 2024లో చేసిన ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్రాల పేర్లు ఇలా మార్చవచ్చా?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, ఇప్పటికే ఉన్న రాష్ట్రాల పేర్లను మార్చే అధికారం పార్లమెంట్ కు ఉంటుంది. అయితే ఇలాంటి బిల్లును రాష్ట్రపతి సిఫారసు లేకుండా పార్లమెంట్ లో ప్రవేశపెట్టడానికి వీల్లేదు. అంతేకాదు సంబంధిత రాష్ట్ర శాసనసభకు ఆ బిల్లును పంపి నిర్ణీత సమయంలోగా అభిప్రాయాలను కోరాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే కేరళ రాష్ట్రం పేరు మార్పు అంశాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిశీలించింది.

### ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్

ఈ నెట్‌వర్క్‌కు చెందిన 104 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. అమాయకులను నమ్మించి, భయపెట్టి, వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో డీసీపీ (సైబర్‌క్రైమ్స్) వి. అరవింద్ బాబు నేతృత్వంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు (జబ్బూ) ఈ మోసాలపై లోతైన దర్యాప్తు చేపట్టారు. నేరగాళ్లు బాధితుల నుంచి దోచుకున్న సొమ్మును మళ్లించడానికి ఉపయోగిస్తున్న 151 బ్యాంకు ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాల ఆధారంగా దేశవ్యాప్తంగా విస్తరించిన ముఠా వివరాలను ఛేదించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు 32 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల నేతృత్వంలోని ఈ బృందాలు 10 రోజుల పాటు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఏకకాలంలో మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో మొత్తం 104 మందిని అదుపులోకి తీసుకున్నారు.

# ఖాకీకి న్యాయం ఎక్కడ...?

## మొదటి పేజి తరువాయి

పదోన్నతుల కోసం గత పది నెలలుగా పాలకులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా 2012 బ్యాచ్ ఎస్సైలకు పదోన్నతులకు అవకాశం కల్పించడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ చైర్మన్, గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి తమ గోడును వివరించినట్లు సమాచారం. అలాగే మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖతో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి కూడా వినతిపత్రాలు సమర్పించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.317 జీవో అమలు కారణంగా తమకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి పాత సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని వారు కోరుతున్నారు.తమకు రావాల్సిన ప్రమోషన్లు 6 సంవత్సరాల్లో రావాల్సి ఉండగా 12 సంవత్సరాలు గడిచినా లభించకపోవడం అన్యాయమని పలువురు పేర్కొంటున్నారు.ఈ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.తమ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.అయితే ఇటీవల సబ్ కమిటీ నివేదిక ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో సమస్యపై త్వరలోనే మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగే అవకాశముందని సమాచారం. ఈ నెల 26న జరగనున్న కేబినెట్



సమావేశంలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పాత సీనియార్టీ ప్రకారం తమకు పదోన్నతులు కల్పించాలని, లేకపోతే సూపర్ న్యూమరరీ విధానంలో అయినా ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని 2012 బ్యాచ్‌కు చెందిన 65 మంది ఎస్సైలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. ఒకే బ్యాచ్‌కు చెందిన కొందరికి పదోన్నతులు రావడం, మరికొందరికి రాకపోవడం వల్ల తలెత్తిన అసమానతను ప్రభుత్వం సరిదిద్దాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఖాకీ యూనిఫాం ధరించి ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులే న్యాయం కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడటం పోలీస్ వ్యవస్థలో ఉన్న లోపాలను బహిర్గతం చేస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్యకు ప్రభుత్వం సత్వర పరిష్కారం చూపించి బాధిత అధికారులకు న్యాయం చేస్తే పోలీస్ వ్యవస్థలో నైతిక ధైర్యం పెరుగుతుందని వారు సూచిస్తున్నారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం 2012 బ్యాచ్ ఎస్సైలు మాత్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది మనోభావాలపై ప్రభావం చూపనుంది. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని న్యాయం చేస్తుందని బాధిత అధికారులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

# ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం - మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు

## మొదటి పేజి తరువాయి

ఇంద్రకీలాద్రిపై ఈ కుంభాభిషేక మహోత్సవాలు మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ వేడుకలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొంటారని, భారీగా ప్రజలు తరలివస్తారనే అంచనాలు ఉండడంతో అధికారులు, పండితులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు చేశారు. ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి ద్వాదశ వర్ష నియమం ప్రకారం ఆలయంలోని దైవిక శక్తిని పునరుద్ధరించడానికి కుంభాభిషేకం నిర్వహించడం శాస్త్రోక్తమని పండితులు పేర్కొన్నారు.

ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం

- మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు

కైంకర్యాలు ఎలా జరగనున్నాయంటే : దేవాలయ కలశం ముఖభాగంలో కుంభానికి దేశంలోని పుణ్య నదులు, తీర్థాలు, సప్త సముద్రాల జలాలను ఉంచుతారు. యాగశాలలో వాటిని మంత్రాలతో పూజించి, అభిషేకం చేస్తారు. ఆ తర్వాత కంచికామకోటి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా మార్చి 6 నుంచి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

### కుంభాభిషేక మహోత్సవాల షెడ్యూల్ :

మార్చి 6న యాగశాల ప్రవేశం, గణపతి పూజ, దీక్షాధారణ, అఖండదీపారాదన, అంకురార్పణ, అగ్రిప్రతిష్టాపన వంటివి ఉంటాయి.



మార్చి7న వివిధ పవిత్ర నదీ, సముద్ర జలాలతో అష్టోత్తర కలశస్థాపన పూజ వంటివి నిర్వహిస్తారు. మార్చి 8 విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి రోజున ఉదయం 9.34 గంటలకు కనకదుర్గమ్మ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో కుంభాభిషేకం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. మార్చి 6, 7, 8 తేదీల్లో అమ్మవారికి ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరిగే పూర్ణ కుంభాభిషేక మహోత్సవాలు జరుగుతాయి. ఇందులో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, లోకేశ్, మంత్రులు పాల్గొంటారు. లక్షలాది భక్తులు వస్తారు. కంచికామకోటి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా 6వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. అందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో విజయవంతం చేయగలరు. ఇందుకు కావలసిన ఏర్పాట్లు అన్ని చేయనున్నాం. క్రతువు ద్వారా ఆలయ విమాన గోపురాలను సంప్రోక్షణ చేయడం. దీనివల్ల ఆలయ తేజస్సు మరింత పెరుగుతుంది. ఆలయంలోని పండితులు ఈ క్రతువును నిర్వర్తిస్తారు. దీనివల్ల ఆలయం మళ్లీ పునర్జీవనం అయ్యి, శక్తిమంతగా తయారవుతుంది. - కేశినేని శివనాథ్, ఎంపీ

### అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం :

కుంభాభిషేకానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఎంత భక్తి భావంతో భక్తులు వస్తారో, అంతే పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. దసరా పండుగ సమయంలో రోజుకు లక్ష మంది వచ్చినప్పుడు ఎలాగైతే అన్ని సదుపాయాలు కల్పించామో, ఇప్పుడు కూడా రోజుకు మూడు లక్షల మంది వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం చూసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఈసారి కూడా కుంభాభిషేకాన్ని విజయవంతంగా జరిగేలా చేస్తామని అన్నారు. భక్తుల సంఖ్యపై అంచనా వేయాలి : ఆలయాన్ని సందర్శించే భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుందని పోలీసు కమిషనర్ ఎస్ వీ రాజశేఖర బాబు అన్నారు. గత సంవత్సరం మూల నక్షత్రం రోజున లక్షా ముప్పై వేల మంది అమ్మవారిని దర్శించుకుంటే, ఈ ఏడాది రెండు లక్షల మంది వచ్చారని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఉండడం, ఆలయాన్ని దర్శించుకుంటే మంచి జరుగుతుందనే ఆలోచనతో భక్తులు అధికంగా వస్తున్నారన్నారు. అందువలన కుంభాభిషేకానికి కూడా ఎలా వస్తారో అంచనా వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిటిడేషన్ కార్డులివ్వాలి...

## మొదటి పేజి తరువాయి

తమ నాయకత్వంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాలంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేశామని, దానికి మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు రూ.100 కోట్లను కేటాయించారని తెలిపారు. అయితే ఇప్పుడు అధికారంలో ఉన్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం వరుసగా రెండు బడ్జెట్లలో జర్నలిస్టుల కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో కొత్తగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్ రావు విమర్శించారు. రెండున్నరేళ్ల కాలంలో ఒక్కరికైనా కొత్త అక్రిడేషన్ కార్డు ఇచ్చారా అని ప్రశ్నిస్తూ, జర్నలిస్టులకు ఎలాంటి కఠిన నిబంధనలు లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజమైన పాత్రికేయులకు గుర్తింపు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అభిప్రాయపడ్డారు.జర్నలిస్టుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా కొనసాగించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రమాదవ శాత్తు జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతాయని, అందుకే



ఇన్సూరెన్స్ ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఉద్యోగుల కోసం అమలవుతున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌కు సమానంగా అమలు చేయాలని కూడా హరీష్ రావు కోరారు. జర్నలిస్టులు కూడా సమాజానికి సేవ చేస్తున్నారని, వారికి తగిన రక్షణ, సంక్షేమం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చురుకుగా ముందుకు రావాలని కోరారు.వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులపై కూడా హరీష్ రావు స్పందించారు. ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన అధికారులను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని,లేకపోతే బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటాలు చేపడతామని హరీష్ రావు హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కులను కాపాడటంలో ఎలాంటి రాజీ పడబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని హరీష్ రావు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు.

# లైంగిక వేధింపుల కేసులో కోర్టు సంచలన తీర్పు- జ్యోతిష్యుడికి 200 ఏళ్ల జైలు శిక్ష

## మొదటి పేజి తరువాయి

మరో గదికి తీసుకెళ్లాడు. అనంతరం, బాలికలిద్దరిపై లైంగిక దాడికి పాల్పడ్డాడని సదరు మహిళా ఆరోపించారు. అంతేకాకుండా, ఈ విషయాన్ని బయటపెడితే తల్లిదండ్రులకు కీడు జరుగుతుందని ఆ బాలికలను బెదిరించాడు జ్యోతిష్కుడు. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. దీంతో తల్లిదండ్రులకు ఏమీ కాకూడదని భావించిన ఆ బాలికలు జరిగిన విషయం గురించి ఎవరికీ చెప్పలేదు.

### అసలు విషయం ఇలా వెలుగులోకి!

ఈ ఘటన జరిగి దాదాపు రెండు సంవత్సరాలు గడిచింది. ఈ సంఘటన జరిగిన సమయంలో ఆ ఇద్దరు బాలికల్లోని ఒకరి వయసు 18కాగా, ఇంకొకరి వయసు 14. గతకొంతకాలంగా బాలికలిద్దరికి అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో వారిని పరీక్షించిన వైద్యులు బాలికలకు లైంగికంగా సంక్రమించే వ్యాధి ఉందని చెప్పారు. ఇది విన్న వారి తల్లిదండ్రులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. పిల్లలిద్దరిని విచారించగా జ్యోతిష్కుడు చేసిన నిర్వాకం బయటపడింది. దీంతో బాలికల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పూజారిపై తిరుపత్తూరు ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

### తీర్పు వెలువరించిన జడ్జి

ఈ కేసు సంబంధించిన విచారణ మంగళవారం రోజు శివగంగ జిల్లా పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టులో జరిగింది. జ్యోతిష్కుడు రామకృష్ణన్‌కు మొత్తం 200 సంవత్సరాల జైలు శిక్ష, రూ.2 లక్షల జరిమానా విధిస్తున్నట్లు జడ్జి గోకుల్ మురుగన్ తీర్పు వెల్లడించారు. అదేవిధంగా, బాధితులకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

### మరో అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

ఇదిలా ఉండగా, హరియాణాలోని ఫతేహాబాద్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. బాలికపై అత్యాచారం చేసిన ఓ వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది ఫాస్ట్-ట్రాక్ కోర్టు. ఈ మేరకు అదనపు సెషన్స్ జడ్జి సోమవారం తీర్పు వెల్లడించారు. అలాగే ఈ కేసులో నిందితుడికి రూ.1.70 లక్షల జరిమానా కూడా విధించింది.

అసలేం జరిగింది?

ఈ సందర్భంగా విచారణ జరిపిన జడ్జి కేసు వివరాలు వెల్లడించారు. "2024 నవంబర్ 13 నాటిది. 14 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగిందని బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు గత 10 నెలలుగా పాఠశాలకు వెళ్తున్న తన కుమార్తెను ప్రలోభపెట్టాడని, మూడు వారాల క్రితం పొలాల్లోకి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేశాడని బాధితురాలి తండ్రి ఆరోపించారు. అంతేకాదు, బాధితురాలు ప్రతిఘటించినప్పుడు ఆమెను కొట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు" అని ఫతేహాబాద్ జిల్లా న్యాయవాది దేవేందర్ మిట్టల్ పేర్కొన్నారు. సాక్ష్యాలు, వాంగ్మూలం ఆధారంగా నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించారన్నారు.

# గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

## మొదటి పేజి తరువాయి

అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

### పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.



### టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

### ఇది హిందూ ధర్మంపై దాడి

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## రాహుల్‌కు ఎందుకీ కంటగింపు?

సమర్థ నాయకత్వం, సరైన మార్గదర్శనంతో భారత్ గత పన్నెండేళ్లుగా.. వికసిత భారతదేశ నిర్మాణం కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ప్రజల భాగస్వామ్యంతో వాటిని సాధించే దిశగా అడుగులేస్తోంది. 'ఆత్మనిర్భర' నినాదంతో దేశీయంగా మన కాళ్లమీద మనం నిలబడే విధంగా చర్యలు తీసుకుంటూ.. విదేశాలతో బలమైన సంబంధాలను ఏర్పర్చుకుంటూ.. దేశ 'బంగారు భవిష్యత్తుకు భరోసా'ను సుస్థిరం చేసుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో.. పుష్కరకాలంగా ప్రపంచంలోని ముఖ్య దేశాలు, కీలక కూటములతో భారతదేశం వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, 27 దేశాల సమాహారమైన యూరోపియన్ యూనియన్, బ్రిటన్, ఒమన్, మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాలతో కుదుర్చుకున్న మొత్తం 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో (ఫ్టీఏ) భారత్.. ఉత్పత్తి, సేవల, వ్యవసాయ రంగాలకు మన దేశంలో పెద్దఎత్తున కొత్త మార్కెట్లకు ద్వారాలు తెరుచుకున్నాయి. గ్లోబల్ సప్లయ్ చైన్స్ పునర్వ్యవస్థీకృతమవుతున్న ఈ సమయంలో ఫ్టీఏల ద్వారా భారత్.. అంతర్జాతీయంగా అనేక దేశాలకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా నిలుస్తోంది.ఇలాంటి వ్యూహాత్మకమైన సమయంలో.. ప్రధాని మోదీ నాయకత్వంలో కుదిరిన భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం ఒక వాణిజ్య ఒప్పందంగా మాత్రమే కాకుండా.. 21వ శతాబ్దపు భారత్ అభివృద్ధి ప్రయాణంలో ఓ కీలక మైలురాయిగా నిలిచిపోనుంది. భారత్, అమెరికా ఒప్పందంపై సరైన అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ, దేశ ప్రయోజనాలను కాపాడే విషయంలో రాజీపడకుండా.. 140 కోట్ల భారతీయుల విశ్వాసాన్ని సంపాదించుకున్న ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను సహించలేక, చేస్తోన్న మంచి పనులను.. అబద్ధాలతో, అసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకుంది. భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని మూడు ప్రధాన కోణాల్లో అర్థం చేసుకోవాలి. మొదటిది.. సాంకేతికతను ఇచ్చిపుచ్చుకోవడం, రెండోది.. పెట్టుబడుల విస్తరణ, మూడోది.. గ్లోబల్ వ్యాల్యూ చెయిన్‌లో భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం, ఇవి ప్రధాన లక్ష్యాలుగా కార్యాచరణ ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్‌గా, సేవల కేంద్రంగా భారత్ ఎదిగింది. ఇప్పుడు.. ఉత్తమ సాంకేతికత తయారీ, డిజైన్‌లకు కేంద్రంగా మారేందుకు ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ, డిఫెన్స్, స్పేస్, సైబర్ సెక్యూరిటీ లాంటి అనేక రంగాల్లో మనం మరింత పురోగతి సాధించేందుకు వీలుపడనుంది. ఈ సాంకేతికత ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా.. అత్యాధునిక పరిజ్ఞానం భారతదేశానికి అందుబాటులోకి వస్తుంది. మన ఇంజనీర్లు, మన స్టార్టప్‌లకు ప్రపంచస్థాయి ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం లభిస్తుంది. దీని కారణంగా.. టెక్నాలజీ దిగుమతిదారుగా ఉన్న భారతదేశం.. ఇకపై గ్లోబల్ స్టాండర్డ్ టెక్నాలజీని ఎగుమతి చేయనుంది. దేశ రాజధాని నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఓ స్పష్టమైన, సానుకూలమైన ప్రభావాన్ని చూపించే భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు.. రైతులు, ఎగుమతిదారుల్లో అనవసర అనుమానాలను కలిగించేందుకు చేసిన కుటిల ప్రయత్నమే. రోజురోజుకూ దేశ రాజకీయాల్లో అస్తిత్వాన్ని కోల్పోతున్న రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ.. నెగటివ్ రాజకీయాల ద్వారా ప్రజల్లో అశాంతిని, రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. పదేళ్ల యూపీఏ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజలు ఆగ్రహించి ఆ ప్రభుత్వాన్ని గద్దెదించితే.. ఈ పన్నెండేళ్లలో తమ కళ్లముందు జరుగుతున్న పురోగతికి అదే ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తుండటంతో రాహుల్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే.. అవకాశం చిక్కినపుడల్లా అబద్ధాలతో ప్రజలను ప్రభుత్వంపై రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ రూ.4 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను వివిధ దేశాలకు ఎగుమతి చేస్తోంది. 38 అభివృద్ధి చెందిన దేశాల పరిధిలోని 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఫ్టీఏ) ద్వారా.. ఈ ఎగుమతులు మరో పదిరెట్లకు పైగా పెరిగి.. రూ.45 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ మార్కెట్‌కు అవకాశాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అమెరికా దాదాపు రూ.10 లక్షలకోట్ల వస్త్రాలను దిగుమతి చేసుకుంటోంది. ఇందులో భారతదేశం నుంచే దాదాపు 10శాతం వస్త్రాలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. ఈ కొత్త ఫ్టీఏ తర్వాత మన ఎగుమతులు మరింత పెరగనున్నాయి. ఈ పరిస్థితులకు తగ్గట్లుగా.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్‌టైల్ పార్కులను అభివృద్ధి చేస్తోంది. ఇందులో ఒకటి తెలంగాణలోని వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పేరుతో డెవలప్ అవుతోంది. ఇలాంటి ప్రాజెక్టులు అమెరికా మార్కెట్‌తో అనుసంధానమైతే వేలాది యువతకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. దీనివల్ల తెలంగాణలోని చేనేత కార్మికులకు కూడా పెద్దమొత్తంలో లబ్ధి చేకూరనుంది. ఇది ఒక్క వస్త్ర పరిశ్రమ గురించిన ప్రస్తావన మాత్రమే. వివిధ పరిశ్రమలతో తెలంగాణకు మరింత ప్రయోజనం చేకూరడం ఖాయం. వస్త్ర పరిశ్రమ పెరిగితే.. పత్తి ఉత్పత్తికి కూడా డిమాండ్ పెరుగుతుంది. దీని ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. ఇది ఒక చైన్ ప్రాసెస్. కానీ, రాహుల్‌గాంధీ మాత్రం దీనికి భిన్నమైన, అర్థంలేని వాదనతో దేశ వస్త్ర పరిశ్రమ ఎగుమతిదారులను, పత్తి డిమాండ్ తగ్గుతుందని రైతులను భయపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అనేక అంశాల్లో రాజీపడిన

## దారి చూపుతోంది మనవారే!



రోజూ లక్షలమంది వాహనదారులు సురక్షితంగా, వేగంగా పయనించడానికి స్మార్ట్‌ఫోన్లు, జీపీఎస్ ఆధారిత నావిగేషన్ వ్యవస్థలను వాడుతున్నారు. ఈ ప్రయాణాలకు మన దేశం నుంచే మార్గనిర్దేశనం(నావిగేషన్) జరుగుతోంది. మ్యాపింగ్,లొకేషన్‌ను గుర్తించే సాంకేతికతలలో భారత్ నిశ్శబ్దంగా ప్రపంచ శక్తిగా ఎదిగింది. ప్రపంచమంతటా కోట్లాదిమంది వాడుతున్న డిజిటల్ మ్యాపులకు వెన్నుదన్ను అయిన ఇంటెలిజెన్స్‌ను రూపొందించి, నిర్వహిస్తున్నది భారత్‌లోని బ్యాక్ ఆఫీస్ నావిగేషన్ బృందాలే. రహదారి వ్యవస్థలో మార్పుచేర్పులను ఎప్పటికప్పుడు మ్యాపుల్లో చేరుస్తూ, కచ్చితమైన రూట్లను సూచిస్తూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా జాగ్రత్తపడుతూ భారతీయ నిపుణులు యావత్ ప్రపంచ నావిగేషన్ యంత్రాంగాలను భద్రంగా, స్మార్ట్‌గా ఉంచుతున్నారు. ఇవాళ నావిగేషన్ అంటే రహదారులపై ఏ మలుపు తిరగాలో, ఎక్కడ మలుపు తిరగకూడదో సూచించడం మాత్రమే కాదు. ప్రధాన రహదారులపై, రహదారులు లేనిచోట్ల, పెద్ద భవనాలూ మాల్స్‌లో, విమానాశ్రయాల అంతర్గత దారుల్లో, విమానాశ్రయ రన్‌వేలపై పైలట్లకు మార్గదర్శనం చేయడం (ఏరోనాటికల్ మ్యాపింగ్ డేటాబేస్-ఏఎండీబీ) కూడా నావిగేషన్‌లో భాగాలే. వీటన్నింటినీ కనిపెట్టుకుని ఉంటున్న భారత్‌లోని బృందాలు బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకే పరిమితం కావడం లేదు. అవి నావిగేషన్ సాఫ్ట్‌వేర్‌ను, ప్రపంచ మ్యాపులనూ రూపొందిస్తున్నాయి. 180కిపైగా దేశాల్లో వాహనాలు నడవడానికి డేటా ప్రాసెసింగ్ సేవలను అందిస్తున్నాయి.

**తక్కువ ఖర్చులో భారీగా కార్యకలాపాలు**

నావిగేషన్ వేదికలు ఉపగ్రహ చిత్రాలు, జీపీఎస్ సంకేతాలపై మాత్రమే ఆధారపడవు. రూట్లను కచ్చితంగా గుర్తించడానికీ, వాటిలో ఎప్పటికప్పుడు వచ్చే మార్పులను గమనించడానికీ, డేటాను ధ్రువీకరించడానికీ, స్థానిక ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా రవాణా నిర్వహణకు నిరంతర మానవ జోక్యం అవసరమవుతుంది. ప్రపంచవ్యాప్త క్లయింట్ల కోసం భారత్‌లోని నావిగేషన్ బ్యాక్ ఆఫీస్ సిబ్బంది జీఐఎస్ సాధనాలను ఉపయోగించి రోడ్లు, జంక్షన్లు, సందులు, మలుపు తిరగడంపై ఆంక్షలు, వేగ పరిమితులు తదితరాల డిజిటలీకరణకు తోడ్పడుతున్నారు. ఒకచోట నుంచి మరొకచోటికి వెళ్లడానికి ఉత్తమమైన మార్గాన్ని చూపడం; సర్వీస్‌రోడ్లు, ఫ్లైఓవర్లు, అనధికారిక దారిమళ్లింపుల వంటివాటిని సూచించడం నావిగేషన్ కంటెంట్ ధ్రువీకరణ కిందికి వస్తాయి. రోడ్ల మూసివేత, నిర్మాణ పనులు జరుగుతున్న స్థలాలు, ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను గుర్తించి వేరే దారి చూపడం కూడా నావిగేషన్‌లో కీలకాంశాలే. వ్యాపార సంస్థల చిరునామాలను, వాటిలో ఎప్పటికప్పుడు వచ్చే మార్పులను వెల్లడించడం, క్రమపద్ధతిలో లేని చిరునామాలను పొందికగా అమర్చడం వంటివీ భారతీయ నిపుణులే చేస్తున్నారు. భవిష్యత్తులో డ్రైవర్‌రహిత మోటారు వాహనాలు వచ్చినప్పుడు వాటికి నావిగేషన్ డేటానూ మన బ్యాక్ ఆఫీస్ బృందాలే అందించనున్నాయి. ఐరోపా, ఆసియా, అమెరికా ఖండాల్లోని క్లయింట్లకు కావాల్సిన సేవలను కూడా మన బృందాలే అందిస్తాయి. వ్యక్తిగత, ప్రజారవాణా వాహనాలు, విమానాలకు మార్గదర్శనం చేయడం, మొబైల్ యాప్‌తో ఉబర్, ఓలా వంటి సర్వీసులను పిలవడం ఆన్‌రోడ్ నావిగేషన్ కిందకు వస్తాయి. ఈ సమాచారంతోపాటు బ్యాక్ ఆఫీసు బృందాలు జంక్షన్లు, ఫ్లైఓవర్లు, వేగపరిమితులు, ట్రాఫిక్ సిగ్నల్స్‌తో కూడిన సవివర డిజిటల్ మ్యాపులనూ అందిస్తున్నాయి. ఎప్పటికప్పుడు వచ్చే మార్పులను వాటిలో పొందుపరుస్తాయి. రోడ్లు లేనిచోట స్థానిక భౌగోళిక స్వరూపం, ఉపగ్రహ చిత్రాలు, జీపీఎస్ ట్రాక్‌ల ఆధారంగా ఆఫ్‌రోడ్ నావిగేషన్‌తో మార్గనిర్దేశనం జరుగుతుంది. రక్షణకు, విపత్తుల నిభాయింపునకు, గనుల తవ్వకం, వ్యవసాయం, సాహస విహార యాత్రలకు ఇది ఉపకరిస్తుంది. భారీ మాల్స్, ఆస్పత్రులు, మెట్రోస్టేషన్లు, విమానాశ్రయాల్లో జీపీఎస్ లేకపోయినా వైఫై, బ్లూటూత్ సౌకర్యాలు ఉన్న సెల్‌ఫోన్ సాయంతో గమ్యాలను, ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను గుర్తించడానికి ఇండోర్ నావిగేషన్ ఉపకరిస్తుంది. ఏరోనాటికల్ మ్యాపింగ్ డేటాబేస్‌లు విమానాశ్రయాల్లో గేట్లు, రన్‌వేల మధ్య విమానాలకు మార్గనిర్దేశం చేస్తాయి. జీఐఎస్ శిక్షణ పొందిన, ఇంజినీరింగ్ ప్రతిభావంతులకు భారత్ నెలవు కావడంతో ఈ రంగంలో ఇండియా అగ్రగామిగా ఎదిగేందుకు తోడ్పడ్డాయి. తక్కువ ఖర్చులో భారీగా కార్యకలాపాలు నిర్వహించే సౌలభ్యం మనదేశంలో ఉంది. ప్రపంచ దేశాలకు 24 గంటలూ సేవలు అందించగలగడం, సంక్లిష్ట రహదారి పరిస్థితులపై, నియంత్రణ వ్యవస్థలపై అవగాహన ఉండటం, ఆంగ్లంలో సంభాషించే సామర్థ్యం ఉండటం వల్ల దేశవిదేశీ సంస్థలు మన బ్యాక్ ఆఫీస్ బృందాలపై ఆధారపడుతున్నాయి. గూగుల్, ఆపిల్, బాష్, కాంటినెంటల్, మ్యాప్ మై ఇండియా వంటి సంస్థలు నావిగేషన్ కాంట్రాక్టులను మన బృందాలకే ఇస్తున్నాయి. యంత్రాలు, యంత్రపరికరాలు, మోటారు వాహనాలను తయారు చేసే సువిశాల ఫ్యాక్టరీల్లో ఇండోర్ నావిగేషన్‌కూ మన బృందాలు తోడ్పాటు అందిస్తున్నాయి.

**చిన్న పట్టణాలకు విస్తరించాలి**

ఇండియా కేవలం మ్యాప్‌ల కోసం బ్యాక్ ఆఫీస్‌గానే కాకుండా, ప్రపంచ నావిగేషన్ కార్యకలాపాల నాడీ కేంద్రంగా ఎదిగింది. విమానయాన భద్రతకు ప్రాధాన్యం, బృహత్తర భవనాలు, పారిశ్రామిక కాంప్లెక్స్‌లలో ఇండోర్ నావిగేషన్ అవసరం విస్తరిస్తున్నకొద్దీ భారతీయ నావిగేషన్ నిపుణులకు గిరాకీ పెరుగుతోంది. విమానాశ్రయాల ఆధునికీకరణ, భద్రతా ప్రమాణాల ప్రాధాన్యం వల్ల రాబోయే ఏఎండీబీకి డిమాండ్ రెండు రెట్లు పెరుగుతుందని అంచనా. స్మార్ట్ మౌలిక వసతుల ప్రాజెక్టులతో ఇండోర్ నావిగేషన్ వేగంగా విస్తరిస్తుంది. భారతీయ నావిగేషన్ రంగం స్వదేశంలో కార్యకలాపాలను విస్తరించడానికి, విదేశీ మ్యాపింగ్ కంపెనీలను ఆకర్షించడానికి వీలుగా రెండో, మూడో అంచె నగరాల్లో ప్రత్యేక జియోస్పేషియల్, మొబిలిటీ టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలి. మ్యాపింగ్, జీఐఎస్, ఏఐ ఆధారిత నావిగేషన్‌లో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలి. విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల భాగస్వామ్యంతో సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను అందించడం ద్వారా భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా ప్రతిభావంతులను తీర్చిదిద్దవచ్చు. ప్రస్తుతం ఉన్న బ్యాక్ ఆఫీస్ సిబ్బందికి ఏఐ పర్యవేక్షణ, వ్యాలిడేషన్‌లో నైపుణ్యాన్ని పెంచడం ద్వారా, మారుతున్న ఆటోమేషన్ నావిగేషన్ వ్యవస్థలో భారత్ తన పోటీతత్వాన్ని నిలబెట్టుకోవాలి. ప్రపంచ డిజిటల్ మ్యాపింగ్, నావిగేషన్ మార్కెట్ పరిమాణం రాబోయే రోజులలో ఏడాదికి దాదాపు 15శాతం చక్రీయవృద్ధి (సీఏజీఆర్)తో విస్తరించనుంది. ఉపాధి అవకాశాలను భారీగా సృష్టించనుంది. ఇండియా ఈ సువర్ణావకాశాన్ని అందిపుచ్చుకోవాలి.

## ఓట్ల లెక్కింపులో తారుమారు.. ప్రజాతీర్పును అవమానిస్తున్న పరకాల లెక్కలు!

'2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల "అద్భుతం" వెనుక ఏదైన "దుశ్చర్య" ఉందా?' అనే పేరుతో పరకాల ప్రభాకర్ ది వైర్‌లో రాసిన వ్యాసాన్ని ఇలా ప్రారంభించాడు .. '2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల పోలింగ్ డేటాను నిశితంగా పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్ లో అధికార కూటమి 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 గెలుచుకోవడానికి దారితీసిన "అద్భుతం" వెనుక ఉన్న "దుశ్చర్య" ఏమిటో వెల్లడవుతుంది. ఇక్కడ ఇచ్చిన అంకెలన్నింటిని భారత ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి విడుదల చేసిన డేటా నుంచి వారి అధికారిక నోటిఫికేషన్లు, పత్రికా ప్రక టనల నుంచి తీసుకోవడం జరిగింది. సాయంత్రం 5 గంటల సమయానికి 68.04% ఓట్లు పోలైనట్లు 2024 మే 13న సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సీఈఓ మీడియాకు వెల్లడించారు.. ఆ తరువాత ఈసీఐ 2024 మే 13న విడుదల చేసిన పత్రికా ప్రకటన నెం. జుజఖ్రూచీ842024 ప్రకారం, అదే రోజు రాత్రి 11.45 గంటలకు ఓటింగ్ శాతం 76.50% ఉంది. భారత ఎన్నికల సంఘం 2024 మే 17వ తేదీ విడుదల చేసిన పత్రికా ప్రకటన నెం. జుజఖ్రూచీ892024 ద్వారా ఆంధ్రప్రదేశ్ పోలింగ్ శాతాన్ని 80.66%కు సవరించారు.. ఆంధ్రప్రదేశ్ సీఈఓ ఈ సంఖ్యను 81.86%గా పేర్కొనగా, ఈసీఐ గణాంకాల నివేదిక ఈ సంఖ్యను 81.79%గా పేర్కొంది".

**నిమిషాల వ్యవధిలోఈసీ ప్రకటించగలదా?**

'ఈ సంఖ్యలను నిశితంగా పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్ అద్భుతం వెనుక ఉన్న దుర్మార్గం స్పష్టంగా వెల్లడవుతుంది.. ఈ శాతాన్ని వాస్తవ సంఖ్యలలోకి మారిస్తే.. ఆశ్చర్యకరంగా 17,19,482 ఓట్లు పోలయ్యాయి. ఇలా సాగుతుంది పరకాల ప్రభాకర్ కుట్ర సిద్దాంతం. అయినప్పటికీ పరకాల లేవనెత్తిన విషయాలను ఒకసారి పరిశీలిద్దాం. ఆంధ్ర ప్రదేశ్‌లో 175నియోజకవర్గాలకు కలిపి 46,389 పోలింగ్ బూతులు ఉన్నాయి. అంటే సగటున ఒక్కో నియోజకవర్గానికి 265 పోలింగ్ బూతులు ఉంటాయి. ఒక నియోజకవర్గ పోలింగ్‌ను పర్యవేక్షించే రిటర్నింగ్ ఆఫీసర్ 267బూతుల నుంచి సమాచారాన్ని తెప్పించటానికి, అలా వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి పెర్సెంటేజ్ తియ్యటానికి 1గంటకు మించి పడుతుంది. ఇలా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల డేటాను సమీకరించి, క్రోడీకరించటానికి ఆయా జిల్లాల కలెక్టర్లకు మరోగంట పడుతుంది. అలా అన్ని జిల్లాల కలెక్టర్ల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి రాష్ట్ర స్థాయి పర్సెంటేజీని ప్రకటించటానికి కనీసం మరో 2 గంటలు పడుతుంది. అంటే పరకాల ప్రభాకర్ రాసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సాయంత్రం 5 గంటలకు ప్రకటించిన 68.04% మధ్యాహ్నం 2-3గంటల మధ్య కాలంలో జరిగిన పోలింగ్‌కు సంబంధించినదై ఉంటుంది. లేకపోతే సాయంత్రం 5గంటలకు 46,389 పోలింగ్ బూతులకు చెందిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కేవలం నిముషాల వ్యవధిలో ఎలా ప్రకటించగలడు?



**జగన్‌కి తెలిస్తే కదా?**

అసలు 2019లో, 2024లో ఏమి జరిగిందో ఒకసారి చూద్దాం. 2019లో ఓటు హక్కు వినియోగించుకున్నవాళ్ల సంఖ్య 3,16,80063 (80.39%). ఈ ఓట్లలో వైఎస్ఆర్ సీపీకి వచ్చిన ఓట్లు 1,56,88,569 (49.95%). ఈ ఓట్లతో గెలిచిన సీట్లు 151. అలాగే టీడీపీకి వచ్చిన ఓట్లు 1,23,04,668 (39.17%).. గెలిచిన సీట్లు 23. జన సేనకు 17,36,811(5.53%) ఓట్లు వచ్చాయి.. ఒకే ఒక సీటు గెలిచింది. బీజేపీకి 2,63,849 (0.84%) ఓట్లు వచ్చినా ఒక్క సీటు కూడా గెలవలేదు.. 2024 ఎన్నికలకు వచ్చేసరికి 3,38,38,349 (81.86%) ఓట్లు పోలయ్యా యి.. ఈ సంఖ్య 2019తో పోల్చినప్పుడు కేవలం 1.47% మాత్రమే ఎక్కువ. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడటం వల్ల ఓట్లు, సీట్లు ఇలా వచ్చాయి.. టీడీపీ 1, 53,84,576 (45.60%) ఓట్లతో 135 సీట్లు గెలుచుకుంది. జనసేన 23,17,747(6.87%) ఓట్లతో 21 సీట్లను, బీజేపీ 9,53,977 (2.83%) ఓట్లతో 8 సీట్లను గెలుచుకున్నాయి. ఈ మూడు పార్టీల కూటమికి సమిష్టిగా వచ్చిన ఓట్లు 1,86,56, 300(55.30%).. అలాగే వైఎస్ఆర్‌సీపీ 1,32,84,134(39.37%) ఓట్లతో 11 సీట్లను గెలుచుకుంది. అంటే టీడీపీ కూటమికి, వైఎస్ఆర్‌సీపీకి మధ్య తేడా 53,72,16 6 ఓట్లు. 2019లో విడివిడిగా పోటీచేసిన కూటమి పార్టీల ఓట్లు కలిపితే 1, 43,06,128 అవుతాయి. వైఎస్ఆర్‌సీపీకి వచ్చిన 15,6 8,85,691 ఓట్లతో పోల్చినప్పుడు తేడా 13,82,441 ఓట్లు. రాజకీయాలలో 1+1+1 = 3 అవ్వవని జగన్ రెడ్డికి తెలియదు.

**కాకిలెక్కలకు విలువ ఉంటుందా?**

పరకాల ప్రభాకర్ రాసింది చూశాక ఆయనకు ఈ దేశంలో ఎన్నికలు ఎలా జరుగుతున్నాయనే విషయంపైన అసలు అవగాహనే లేదనిపిస్తుంది. ఎన్నిక అనగానే ఓటర్ల లిస్టుల కాపీలను సిద్ధం చేసుకోవటం, పోలింగ్ ఏజంట్లు గా ఏఏ బూతుల్లో ఎవరెవరు ఉండాలో రాజకీయ పార్టీలు నిర్ణయిస్తాయి.. ఓటర్లను గుర్తిస్తూ పోలింగ్ అయ్యేదాకా వుండి ఫామ్ 17సి కాపీని తీసుకోవటం ఏ పోలింగ్ ఏజంటూ మరువడు. ఫాం-17సీలో 7 విషయాలు ఉంటాయి.. ముఖ్యంగా సదరు పోలింగ్ బూత్‌లో మొత్తం ఓటర్లు ఎందరు ఏ ఏ గంటల్లో ఎంతమంది ఓటు హక్కు వినియోగించుకున్నారు? సదరు బూత్‌లో వినియోగించిన ఈవీఎం కు, వీవీపాట్‌లకు సంబంధించిన వివరాలు ఉంటాయి.. ఎందరు వినియోగించుకోలేదనే విషయాలు కూడా ఉంటాయి. కౌంటింగ్‌కి వెళ్లే ఏజెంట్లు ఫాం -17సి లోని సమాచారం ఈవీఎంలలోని ఓట్లతో సింక్ అవుతుందో, లేదో చూస్తారు.. 2024 ఎన్నికల్లో అటువంటి తేడాలు ఉన్నట్టు ఎక్కడా రిపోర్ట్ కాలేదు. అందుకే ఓట్ల లెక్కింపుకు ముందుగానీ, ఆ తరువాత గానీ పోలైన ఓట్ల గురించి ఎవ్వరూ సందేహాన్ని వ్యక్తపరచలేదు.. కాబట్టి పరకాల ప్రభాకర్ చెబుతున్న కాకి లెక్కలకు ఏమాత్రం విలువ లేదు..

## సుంకాల ఆయుధీకరణ

దిగుమతులపై దేశాలు సుంకాలు విధించడం కొత్తకాదు. కానీ వాటిని ఆయుధీకరించడమే అసలు సమస్య. ఇతర దేశాలను బెదిరించి లొంగదీసుకోవడానికి, దారికిరాని దేశాలను శిక్షించడానికి సుంకాలను వాడుకోవడం మొదటినుంచీ అమెరికాకు అలవాటే. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో ఈ అలవాటు గాడితప్పి ప్రపంచ ఆర్థికరంగాన్ని డోలాయమానంలో పడేసింది. భారత్ విషయమే తీసుకుంటే 2.7 శాతమున్న సుంకాలను ట్రంప్ పాతిక శాతానికి పెంచడమే కాకుండా, అదనంగా రష్యా నుంచి చమురు కొంటున్నందుకు 'ప్రతీకారంగా' మరో పాతిక శాతం, మొత్తం 50 శాతం సుంకాన్ని బాదారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని, 18 శాతం టారిఫ్‌కు భారత్ అంగీకరించిందని ఇటీవల ప్రకటనలు కూడా వెలువడ్డాయి. తాజాగా వెలువడిన అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ 'పరమపద సోపానపటం' ఆటకు తెరదించినట్టయింది. అధ్యక్షుడు ఇష్టారాజ్యంగా సుంకాలు వేయడానికి వీల్లేదని, ఆ అధికారం అమెరికా కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నదని సుప్రీంకోర్టు నొక్కిచెప్పడం గమనార్హం. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమంటే.. అధ్యక్ష ప్రత్యేక అధికారాల చట్టం కింద ట్రంప్ సుంకాలు బాదుతూ పోయారు. అయితే ఆ అధికారాలు కేవలం యుద్ధ సమయాల్లో లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది. ప్రజాస్వామిక విధానంలో పరిపాలనా వ్యవస్థపై న్యాయవ్యవస్థ ములుగర్ర ఎంత ముఖ్యమైందో ఈ ఉదంతం మనకు స్పష్టం చేస్తున్నది. అమెరికా సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో ఇచ్చిన తీర్పు వల్ల భారత్, బ్రెజిల్, చైనా వంటి దేశాలకు ఉపశమనం కలుగుతుంది. అయితే అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసినా ట్రంప్ తన మొండివైఖరిని విడనాడలేదు. పైగా ఓవైపు సుప్రీంకోర్టు న్యాయమూర్తులపై విమర్శలు సంధిస్తూ మరోవైపు సుంకాలను దొడ్డిదారిన పెంచేందుకు కసరత్తు చేస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. 1974 వాణిజ్య చట్టం కింద 150 రోజుల కాలవ్యవధికి తాత్కాలిక ప్రాతిపదికన 10 శాతం సుంకం వేయనున్నట్టు ట్రంప్ ప్రకటించారు. మరుసటిరోజు దీనిని 15 శాతానికి పెంచనున్నట్టు తేల్చిచెప్పడం అమెరికా వాణిజ్యంలోని అస్థిర పరిస్థితిని




తెలియజేస్తున్నది. ఏది ఏమైనప్పటికీ వెయిటెడ్ యావరేజీ ప్రకారం ఇది 12 శాతానికి తగ్గుతుందని అంటున్నారు. మనదేశంలో అమెరికా సుంకాల వల్ల కుదేలైన టెక్స్‌టైల్, వజ్రాల తయారీ వంటి అధిక ఉపాధి కలిగించే రంగాలు సంక్షోభం నుంచి బైటపడే అవకాశాలు ఆ తీర్పువల్ల మెరుగుపడతాయని కచ్చితంగా చెప్పవచ్చు. సుప్రీంకోర్టు తీర్పుతో అమెరికా సుంకాల సమస్య పూర్తిగా తొలిగిపోయిందని చెప్పలేము. ఇది తాత్కాలిక విరామమే తప్ప శాశ్వత పరిష్కారం కాదు. ట్రంప్ ప్రకటనలతో అమెరికాతో వాణిజ్యం అంటేనే ప్రపంచ దేశాలు జడుసుకునే పరిస్థితి ఎదురవుతున్నది. ఈ నేపథ్యంలో అమెరికా ఒంటెత్తు పోకడలపై ప్రపంచ దేశాల్లో పునరాలోచన మొదలైంది. అమెరికాతో వాణిజ్య చర్చలకు భారత్ తాత్కాలిక విరామం ప్రకటించడం విశేషం. తక్కువ సుంకాలకు అవకాశం ఉన్నప్పుడు ఒప్పందం పేరిట ఎక్కువ సుంకాలను మోయడం దేనికనే ఆలోచన దీని వెనుక ఉన్నట్టు తెలుస్తూనే ఉన్నది అయితే ఈ చెడుగుడు ఆటకు ఓ పరిష్కారం అంటూ ఉండాలనేది కొన్ని దేశాల అభిప్రాయం. దేశాలు విడివిడిగా కాకుండా, సమూహాలుగా ఏర్పడి అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా దాసిల్వా చేసిన సూచన కొత్తబాటను సూచిస్తున్నది. యూనియన్‌గా ఏర్పడాలనేది ఆయన మాటల సారాంశం. నిజానికి గాట్, డబ్ల్యూటీవో వంటి బహుళపక్ష వాణిజ్య వేదికలు అమెరికా ఒంటికొమ్ము సొంటికాయ విధానాల వల్ల అవసాన దశకు చేరుకున్నాయి. యూనియన్‌గా ఏర్పడటమంటే మరోసారి బహుళపక్ష వేదికలకు మళ్లడమే అని అర్థం. ప్రపంచ దేశాలు దీని గురించి ఆలోచించాలి.

# శీర్షిక జాగ్రత్త మహిళా..!

గుంట నక్కలు ముసుగేసుకుని మన
చుట్టు తిరుగుతు మాయ మాటలు
చెప్పి నిన్ను మాయం చేస్తారు జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!
బడికి వెళ్లే ఆడ పిల్లపై నీ వెయ్యి
కన్నులు వేసి ఉంచు మహిళా..!
రెప్పపాటు ఆదమరచినావో
డేగ లాగా తన్నుకొని పోతారు జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!
పొలం పనుల కోసం పొయ్యేటప్పుడు
బుడ్డదాన్ని వెంట తీసుకునిపో...
మరచి పోయినావో కామాంధుల
కాటుకు బలై పోతుంది జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!
కూలి నాలికి పొయ్యేటప్పుడు చీడ
పురుగుల బారిన పడకుండా
నిండు వస్త్రధారణతో వెళ్లు...
మరచి పోయినావో చుట్టు ముట్టి
చిత్రవధ చేస్తారు జాగ్రత్త మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!
అంతా నావాళ్ళే అని గుడ్డిగా నమ్మకు
మహిళా..!
నీ వెనక గోతులు తీసేది నీ వాళ్ళే అని
తెలుసుకో మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!
సమాజంలో ఉన్న కొంత మంది
గురించి మాత్రమే వారు మంచిగా
మారుతారు అని ఆశిస్తు...
తరలిపో తరలిపో.. చీకటి నుంచి వెలుగుకు
తరలిపో.. కుందేలువి కావు.. పులిలా
మారిపో.. వెంటాడే ఒడిదుడుకుల మృగాలతో
యుద్ధానికి తరలిపో..." ఓ మహిళా మీకివే మా
వందనాలు. కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'కి
వందనాలు

శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి
9347042218.



# మీ పిల్లలు సరిగా నిద్ర పోవట్లేదా - కారణాలు ఇవే కావొచ్చట!

## చక్కటి నిద్ర కోసం ఈ టిప్స్ ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు



చిన్నారులకు మంచి పోషకాహారం ఇవ్వటమే కాదు, కంటి నిండా నిద్ర పోయేలా చూసుకోవటమూ ముఖ్యమే. అయితే, కొంతమంది పిల్లలు ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. మరికొందరైతే ఓ పట్టాన నిద్రపోరు. పేరెంట్స్ విశ్వ ప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. చిన్నారులు ఇలా నిద్ర పోకుండా మెలకువతో ఉండడానికి అనేక కారణాలుంటాయని నిపుణులు చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

పగటి నిద్ర ఎక్కువగా :

ఐదేళ్ల వచ్చే వరకు చాలా మంది పిల్లలు పగలు భోజనం చేసిన తర్వాత నిద్ర పోతారు. దీంతో రాత్రి సరిగ్గా నిద్రపోరని చీఫ్అశీఋశ్రీ ాఅఎత్ఋతీఎ శీట వీవసఅఎఅవ అధ్యయనం పేర్కొంది. కాబట్టి, పగటిపూట కొద్ది సేపే పడుకునేలా చేస్తే.. రాత్రుళ్లు వాళ్లు హాయిగా నిద్ర పోయే అవకాశం ఉందని అంటున్నారు.

గురక పెట్టడం :

చాలామంది పిల్లలు సీజనల్ అలర్జీ, జలుబు వంటి రకరకాల ఆరోగ్య సమస్యల వల్ల గురక పెడుతుంటారని నిపుణులు అంటున్నారు. ఈ గురక వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురై మధ్యమధ్యలో మేల్కొంటారని చెబుతున్నారు. కాబట్టి, పిల్లలు గురక పెట్టకుండా నిద్ర పోతున్నారంటే వాళ్లు ప్రశాంతంగా పడుకున్నారని అర్థం.

అనారోగ్యం :

పిల్లలు రాత్రిపూట సరిగా నిద్ర పోలేకపోవడానికి అనారోగ్యం కూడా కారణం కావచ్చంటున్నారు నిపుణులు. ఉదాహరణకు జలుబు చేసినప్పుడు శ్వాసకు సంబంధించిన సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి సమయాల్లో నిద్రాభంగం కలిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అలాగే, కొంత మంది పిల్లలు అలర్జీలు, ఆస్తమా వల్ల కూడా నిద్రలేమితో సతమతమవుతారని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారి ఆరోగ్యం ఎలా ఉందో పరిశీలించి, అవసరమైతే డాక్టర్‌ను సంప్రదించాలని సూచిస్తున్నారు.

గ్యాడ్జెట్లకు దూరంగా :

ఈ తరం పిల్లలు మొబైల్స్, టీవీలు, వీడియో గేమ్స్, కంప్యూటర్లులతో ఎక్కువగా చెలిమి చేస్తారు. కాబట్టి, పడుకునే సమయంలో పిల్లల రూంలో ఇలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు లేకుండా జాగ్రత్త పడాలంటున్నారు నిపుణులు. లేదంటే రాత్రంతా కూర్చుని టీవీ చూడటమో, గేమ్స్ ఆడడమో చేస్తుంటారట. ఫలితంగా, పిల్లలు సరిగా నిద్రపోరని తెలియజేస్తున్నారు. విద్యార్థులు అల్పాహారం దాటవేయడం, టీ తాగడం, ఇంటర్నెట్ వ్యసనం వైపు ఎక్కువ ధోరణి , సామాజిక మద్దతు లేకపోవడం, ఒత్తిడి, నిద్రవేళకు ముందు మొబైల్ వాడకంతో పేలవమైన నిద్ర నాణ్యత గణనీయంగా ముడిపడి ఉందని ంఎఆ-వఅఎవసఅతీవష్ అధ్యయనం పేర్కొంది.

టాన్సిల్స్ వల్ల :

కొంతమంది పిల్లలు టాన్సిల్స్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. వీళ్లకు ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడానికి కష్టమవుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, నోటి ద్వారా శ్వాస తీసుకుంటుంటారని పేర్కొంటున్నారు. దీంతో మధ్యమధ్యలో మెలకువ వచ్చి సరిగ్గా నిద్ర పోరని తెలియజేస్తున్నారు.

క్రమరహిత నిద్ర వేళలు :

ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవాలి. లేదంటే శరీరంలోని 'బయోలాజికల్ క్లాక్' దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. అందుకే రోజూ ఒకే సమయంలో నిద్రపోవడం అలవాటు చేయాలని ంశ్రీవవజూటశీబఅష్అశీఅ అధ్యయనం పేర్కొంది. ఇలా చేస్తే అసలు నిద్రలేమి సమస్యలు ఉండవట.

శారీరక అసౌకర్యం :

గదిలో వెలుతురు, శబ్దం లేదా ఉష్ణోగ్రత సరైన మోతాదులో ఉండాలి. లేకపోతే నిద్రకు భంగం కలుగుతుందంటున్నారు నిపుణులు. అందుకే, పిల్లలకు గది సౌకర్యంగా ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు

కెఫిన్ :

చాక్లెట్లు, కూల్ డ్రింక్స్ లేదా కెఫిన్ ఉన్న పదార్థాలు రాత్రిపూట ఇవ్వడం వల్ల పిల్లలు ఉత్సాహంగా మారి నిద్రపోకుండా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. అందుకే, సాయంత్రం వేళ వీటిని పిల్లలకు ఇవ్వకపోవడమే మంచిదట. కెఫిన్ కలిగిన పానీయాలు నిద్ర నాణ్యతను దెబ్బతీస్తాయని చీఫ్అశీఋశ్రీ ాఅఎత్ఋతీఎ శీట వీవసఅఎఅవ అధ్యయనం పేర్కొంది.

భయం లేదా ఆందోళన :

చీకటి అంటే భయం, ఒంటరిగా పడుకోవడానికి ఇబ్బంది పడటం లేదా పీడకలలు రావడం వల్ల మెలకువగా ఉంటారట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ గేమ్ ఆడినవాళ్లు ఆత్మహత్య చేసుకుంటారట! - మీ పిల్లల ఫోన్ చెక్ చేయండి

## - గజియాబాద్‌లో ముగ్గురి ఆత్మహత్యకు ఆన్‌లైన్ గేమ్ కారణమని అనుమానాలు! - పిల్లలు ఏం ఆడుతున్నారో చెక్ చేయాలంటున్న నిపుణులు



ఉత్తర ప్రదేశ్‌లోని గజియాబాద్‌లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు బిల్డింగ్ నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ గేమ్ కు బానిసగా మారి, ఈ దారుణానికి ఒడిగట్టారని తేలడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీంతో చాలా తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దాదాపు అన్ని ఇళ్లలోనూ పిల్లలు ఫోన్ లో గేమ్స్ ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలు ఎలాంటి ఆటలు ఆడుతున్నారో చెక్ చేయాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రెండున్నరేళ్లుగా!

గజియాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు రెండున్నర సంవత్సరాలుగా ఆన్ లైన్ గేమ్స్ ఆడుతున్నట్టు వారి తండ్రి మీడియాకు తెలిపారు. ఈ గ్యాప్‌లో క్రమంగా కుటుంబానికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఫోన్ పట్టుకొని తమ రూమ్‌లోనే ఉండేవారట! ఈ ముగ్గురిలో ఒకరు ఇన్‌స్ట్రక్టర్‌గా ఉండేవారని, మిగిలిన ఇద్దరు ఆదేశాలు పాటించేవారని, వారి ఫోన్ లో ఉండే గేమ్ ఆఖరి టాస్క్ "సూసైడ్" అని ఉందని పోలీసు అధికారులు చెప్పినట్టు తండ్రి తెలిపారు.

"కొరియన్ బ్లూవేల్"!

కొరియాకు చెందిన ఓ యాప్ ద్వారా ఈ గేమ్ ఆడినట్టు సమాచారం. ఈ గేమ్‌తో ముగ్గురు అమ్మాయిలు సూసైడ్ చేసుకున్నట్టు తేలడంతో రష్యాకు చెందిన బ్లూవేల్ గేమ్ మరోసారి చర్చలోకి వచ్చింది. 2015లో రష్యాకు టీనేజర్ సూసైడ్ చేసుకోవడంతో బ్లూ వేల్ గేమ్ గురించి ప్రపంచానికి తెలిసింది. రెండేళ్ల క్రితం అమెరికాలో ఓ భారతీయ విద్యార్థి చనిపోయాడు. అతను బ్లూ వేల్ గేమ్ ఆడటం వల్లనే మరణించి ఉంటాడని అక్కడి అధికారులు అనుమానించారు.

గేమ్ ఎలా ఉంటుంది

బ్లూ వేల్ గేమ్ దాదాపు 50 రోజులు కొనసాగుతుంది. దీన్ని ఆడేవారు ఒక సీక్రెట్ ఆన్‌లైన్ గ్రూప్‌లోకి ఎంటర్ అవుతారు. దీన్ని రన్ చేసే వారు ప్లేయర్లకు రోజూ ఒక టాస్క్ ఇస్తారట. అర్ధరాత్రి నిద్ర లేవడం, భయపెట్టే దృశ్యాలు చూపించడం వంటివి చేస్తారట. ఈ టాస్క్‌లు రోజు రోజుకూ తీవ్రత పెరుగుతూ వస్తాయట. రోజూ టాస్క్ కంప్లీట్ చేసిన అనంతరం ఫొటో లేదా వీడియో తీసి ప్రూఫ్ పంపించాలట. ఈ గేమ్ రన్ చేసే మాస్టర్ ఆటగాళ్లను మోటివేట్ చేస్తూ తన కంట్రోల్ లోకి తెచ్చుకుంటాడట. అలా రోజు రోజుకూ డేంజర్ టాస్కులు పెంచుతూ, 50వ రోజు ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపిస్తాడట.

ఎందుకు ఆపేయలేరు

"గేమ్ మధ్యలో ఆపేయొచ్చు కదా" అని మనకు అనిపిస్తుంది. కానీ, అదొక మాయా వలయంగా తయారవుతుందట. మొదట్లో గేమ్ ప్రమాదకరంగా అనిపించదు. ఆడేవాళ్లు దాన్నొక ఛాలెంజ్ గా తీసుకుంటారు. సగం రోజులు గడిచే దాకా అది తీవ్రమైన గేమ్ అనే విషయం అర్థం కాదట! ఇది తెలిసిన తర్వాత కూడా బయటకు రాలేరని మానసిక నిపుణులు చెబుతున్నారు. దాని తాలూకు ఆలోచనలు ఆపలేక మళ్లీ ఆట కొనసాగిస్తారట. ఒకవేళ ఎవరైనా బయటకు రావాలని ప్రయత్నిస్తే గేమ్ మాస్టర్ బెదిరిస్తాడట. ఫోన్ నెంబర్ మొదలు, పర్సనల్ సమాచారం ముందే సేకరిస్తారు కాబట్టి, కుటుంబ సభ్యులకు హాని చేస్తామని బెదిరిస్తాడట. దాంతోపాటు కొన్ని రోజుల్లో గేమ్ అయిపోతుంది. పూర్తి చెయ్ అంటూ మోటివేట్ చేస్తాడట!

కొరియన్ గేమ్ కూడా!

గజియాబాద్ లో ఆత్మహత్య చేసుకున్న పిల్లలు కూడా బ్లూవేల్ లాంటి ఆటనే ఆడి ఉంటారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా ఎంత మంది ఇలాంటి గేమ్స్ ఆడుతున్నారో తెలియదు. అందుకే తల్లిదండ్రులు తప్పకుండా పిల్లల ఆన్ లైన్ గేమ్స్ పై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెడుతున్నారనేది కూడా చూడాలని, వారి వ్యవహార శైలిని కూడా అబ్జర్వ్ చేయాలని చెబుతున్నారు. వాళ్లు ముభావంగా ఉండడం, నిత్యం బాధలో ఉండటం వంటివి చేస్తుంటే ప్రేమగా మాట్లాడి విషయం తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పిల్లలతో సమయం గడపడం ద్వారా ఇలాంటి ప్రమాదాల్లో చిక్కుకోకుండా కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# భారత్‌లో హెలికాప్టర్ల తయారీ- అదానీ, లియోనార్డో మధ్య కీలక ఒప్పందం

## అదానీ గ్రూప్, ఇటాలియన్ కంపెనీ లియోనార్డో మధ్య కీలక ఒప్పందం- భారత్ లో హెలికాప్టర్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు సన్నద్ధం!



భారత్‌లో సమీకృత హెలికాప్టర్ తయారీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అదానీ గ్రూప్, ఇటలీకి చెందిన ప్రముఖ రక్షణ రంగ సంస్థ లియోనార్డో కీలక ఒప్పందం చేసుకున్నట్లు మంగళవారం ప్రకటించాయి. మేక్ ఇండియా ప్రయత్నాలకు, దేశాన్ని మరింత స్వయంసమృద్ధిగా మార్చడానికి ఇది గణనీయమైన ప్రోత్సాహాన్ని ఇచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా దేశ సైనిక అవసరాలకు అనుగుణంగా హెలికాప్టర్ల ఉత్పత్తిలో భారత్ స్వావలంబన పెంచడానికి ఇది ఉపయోగపడనుంది. అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, లియోనార్డో సంస్థలు మంగళవారం దిల్లీలో ఈ అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేశాయి. భారత సాయుధ దళాల అవసరాలు తీర్చడమే కాకుండా, హెలికాప్టర్ల ఉత్పత్తిలో భారత్‌ను స్వయంసమృద్ధ దేశంగా మార్చడమే ఈ ఒప్పందం లక్ష్యంగా తెలుస్తోంది. ఈ ఒప్పందం ప్రకారం, "ఈ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం వల్ల లియోనార్డోకు చెందిన అత్యాధునిక ాఔ169వీ, ాఔ109 ుతీవసెవతీవీ హెలికాప్టర్లు భారత్‌లో తయారు చేస్తారు. దీని వల్ల భారత సైనిక అవసరాలకు అంతర్జాతీయ స్థాయి సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. అయితే ఇది కేవలం తయారీకే పరిమితం కాకుండా, దశల వారీగా స్వదేశీకరణ (ఇండియనైజేషన్), పటిష్టమైన నిర్వహణ, మరమ్మతులు, ఓవర్ హాలింగ్ సామర్థ్యాలతో పాటు, పైలట్లకు సమగ్ర శిక్షణను కూడా అందిస్తుంది."

ఏటా 100 హెలికాప్టర్లు తయారీ!

భారత జనాభాతో పోల్చితే హెలికాప్టర్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. (జనాభా నిష్పత్తి ప్రకారం 250 కంటే తక్కువ హెలికాప్టర్లు ఉన్నాయి.) ఈ లోటును తీర్చేందుకు రానున్న 10 ఏళ్లలో ఏటా సుమారు 100 హెలికాప్టర్లు అవసరం ఉంటుందని అంచనా. అందుకే "దేశ పౌర, రక్షణ అవసరాలు తీర్చే సమీకృత హెలికాప్టర్ తయారీ వ్యవస్థకు పునాది వేస్తున్నాం. తయారీ, అసెంబ్లింగ్, శిక్షణను ఒకే చోటకు చేర్చి, అంతర్జాతీయ స్థాయి మద్దతును భారత్ గడ్డపై ఇస్తాం" అని అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ డైరెక్టర్ జీత్ అదానీ తెలిపారు. "రానున్న దశాబ్దంలో భారత సైన్యానికి 1000 కంటే ఎక్కువ హెలికాప్టర్లు అవసరం అవుతాయి. కనుక అదానీ, లియోనార్డో ఒప్పందం దేశీయ తయారీ కలను సాకారం చేస్తుంది."'భారత్ ఒక పెద్ద మార్కెట్, ఇక్కడి సైనిక దళాల అవసరాలు తీర్చడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని లియోనార్డో హెలికాప్టర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జియాన్ పియరో కుటిల్లో చెప్పారు. గత వారం అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, బ్రెజిల్ దిగ్గజం ఎంబ్రేయర్ (జుఎఎత్ఋవతీ)తో కలిసి ప్రాంతీయ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటుకు కీలక ఒప్పందం చేసుకుంది. తాజాగా లియోనార్డోతో హెలికాప్టర్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇది ఈ రంగంలో అదానీ సంస్థల దూకుడును సూచిస్తోంది. భారత్ నమ్మకమైన భాగస్వామిభారత్ లోని ఇటలీ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలి ఈ ఒప్పందంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రక్షణ రంగంలని ఇద్దరు గ్లోబల్ ఛాంపియన్లు నేడు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నారని ఆయన కొనియాడారు. "రక్షణ రంగంలో భారత్ ఇటలీకి ఒక నమ్మకమైన, దీర్ఘకాలిక భాగస్వామి. హెలికాప్టర్ విభాగంలో లియోనార్డో అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంది. మేము ఇటలీలో మరిన్ని భారత పెట్టుబడులను ఆశిస్తున్నాం. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టీఏ) కేవలం వాణిజ్యం గురించి మాత్రమే కాదు. ఇది మన ఉమ్మడి విలువలు, భద్రతకు సంబంధించింది" అని అన్నారు. "అదానీ డిఫెన్స్, లియోనార్డో మధ్య కుదిరిన ఈ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) అత్యంతకీలకమైనది. గత వారమే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో ఎఫ్ టీఏ జరిగింది. ఆ సమయంలో రక్షణ, భద్రతా భాగస్వామ్యంతో సహా 3 ఒప్పందాలు కుదిరాయి. ఆత్మ నిర్భర్ భారత్ విజన్‌తో, మేము దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడమే కాకుండా, దేశంలోనే పోటీతత్వ పారిశ్రామిక సామర్థ్యాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం" అని రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ అన్నారు.

ఆకాంక్ష

## న్యాయవాదుల రక్షణ చట్టం కోసం మహా పాదయాత్రకు విశేష స్పందన..




నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలను ఖండిస్తూ వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన న్యాయవాదుల మహా పాదయాత్ర మంగళవారం జడ్చర్లకు చేరుకుంది. ఈ పాదయాత్రకు మద్దతుగా నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు జడ్చర్ల వద్ద పాదయాత్రలో పాల్గొని హైదరాబాద్ వైపు పాదయాత్రగా బయలుదేరారు. న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు ఆందోళనకరమని, న్యాయ వాదులు న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం అవసరమని నాయకులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రావు, ఉపాధ్యక్షుడు రఘునాథ్ రావు, న్యాయవాదులు కుంభం రామకృష్ణ గౌడ్, గణేష్, వంశీ, రజిని, చేతన్, శాంతయ్య, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

## సింగరేణి ఆసుపత్రుల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలి

**పాతవారిని,స్థానికులను కాదని పని చేయించాలని చూస్తే అడ్డుకుంటాం**

**తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం**

**రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్**




గోదావరిఖని టౌన్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ శ్రీ లలిత్ కుమార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎజఖూ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ...కరోనా సమయంలో సింగరేణి ఆసుపత్రుల్లో వార్డ్ బాయిలుగా, మెడికల్ స్టాఫ్, ఆయాలుగా పని చేసిన వారిని తిరిగి సింగరేణి హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేయడం క్యాత్ ల్యాబ్ లో వీరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ లలిత్ కుమార్ గారిని కోరడం జరిగింది. ల్యాబ్ టెండర్లు పొందిన రేనీ హాస్పిటల్ యాజమాన్యం, ఒమేగా హాస్పిటల్ యాజమాన్యం తమ సిబ్బందిని పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నది. గతంలో పనిచేసిన వారిని కాదని స్థానిక అభ్యర్థులను కాదని తమకు నచ్చిన వారిని హాస్పిటల్లో విధుల్లో పెట్టుకునేందుకు ల్యాబ్ టెండర్లు పొందిన యాజమాన్యం ప్రయత్నాలు చేస్తున్నది. పాతవారిని కాదని కొత్తవారితో పనులు చేయించాలని చూస్తే పనులను అడ్డుకుంటామని తెలియజేస్తున్నాము. కష్టకాలంలో తమ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన ఈ కార్మికులను కాదని కొత్త కార్మికులచే పనులు చేయించాలని చూస్తే ఆందోళన తప్పదని సందర్భంగా తెలియజేస్తున్నాము. గతంలో టెండర్లు ముగిసే సమయంలో మళ్ళీ టెండర్ వేస్తే వీరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం మాట నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని కరోనా సమయంలో పనిచేసిన వార్డుబాయిలు, ఆయాలు, మెడికల్ స్టాఫ్ ను ఉద్యోగాల్లో పెట్టుకోవాలని వారికి న్యాయం చేయాలని సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ వినతిపత్రం కార్యక్రమంలో కార్మికులు. శారదా సురేష్ సృజన తదితరులు పాల్గొన్నారు

## జాతీయ మానవ హక్కుల కమిటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



పెద్దపల్లి//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మానవ హక్కుల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా చూడటం ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి వర్గం బాధ్యత అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించడం, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు మానవ హక్కుల సంస్థలు ముందుకు రావాలని సూచించారు. డిపిఓ ఆర్, బీసీ వెల్ఫేర్, సోషల్ డిపార్ట్మెంట్, పౌర సంబంధాల శాఖ, విద్యాశాఖ, అటవీ శాఖల అధికారుల చేతుల మీదుగా జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో కూడా ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ప్రజల్లో మానవ హక్కులపై చైతన్యం పెంపొందించేందుకు ఈ క్యాలెండర్ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు ఏజ్జ రాజయ్య మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందాల్సిన హక్కులు ఎక్కడైనా ఉల్లంఘించబడితే వాటిపై ఎన్‌హెచ్‌ఆర్సీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఎవరు తప్పు చేసినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు. ప్రజల గొంతుకగా నిలిచి వారి హక్కుల పరిరక్షణకు సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఇంజినీర్ సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాస్, అధికార ప్రతినిధి అడప బాపిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఈ వెంకటస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ పరకాల లక్ష్మీనారాయణ, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు రమేష్, డబ్బులు బాపిరెడ్డి నీవన్న, రామగుండం పట్టణ అధ్యక్షుడు నూనెటి రామకృష్ణ, ప్రదీప్, మధు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కప్ స్టేట్ టోర్నమెంట్‌లో రామగుండం విద్యార్థుల హవా...



గోదావరిఖని//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** రాష్ట్ర స్థాయి క్రీడా వేదికపై రామగుండం విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. ఈనెల 22, 23 తేదీలలో హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ కరాటే స్టేట్ టోర్నమెంట్‌లో రామగుండానికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో మొత్తం 33 జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించగా, రామగుండం విద్యార్థులు పోటీ వాతావరణంలో సత్తా చాటుతూ మెడల్స్ సాధించడం విశేషం. అండర్ 1415 విభాగంలో -47 కిలోల విభాగంలో ఎం ముక్తిశ్రీ వెండి పతకం సాధించగా, +54 కిలోల విభాగంలో పి సహస్ర కాంస్య పతకం దక్కించుకుంది. విద్యార్థుల ఈ విజయంపై పెద్దపల్లి జిల్లా క్రీడా వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. పతకాలు సాధించిన విద్యార్థులను, వారి కోచ్ కరాటే శ్రీనివాస్‌ను పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్, తెలంగాణ పేట ప్రెసిడెంట్ కొమురోజు శ్రీనివాస్, తెలంగాణ పేట వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, పెద్దపల్లి జిల్లా పేట ప్రెసిడెంట్ ఎం సురేందర్, జిల్లా పేట సెక్రటరీ రమేష్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, సెక్రటరీ ఎం రమేష్, ట్రెజరర్ కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, అభిజ్ఞ, షైనీ, శుభశ్రీ, హేమలత మహజి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కే నరేంద్ర సోనీ, జిపిటి స్వామి, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ తదితరులు అభినందించారు. విద్యార్థుల కృషి, కోచ్‌ల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభినందనల సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా రామగుండం విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## రామగుండం ఆర్జీ-1సిఎస్పిని సందర్శించిన టీబీజీకేఎస్ శ్రేణులు...



గోదావరిఖని//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా రామగుండం-1 ఏరియా పరిధిలోని జీడీకే వన్ సిఎస్పి కేంద్రాన్ని మంగళవారం ఉదయం టీబీజీకేఎస్ శ్రేణులు సందర్శించి, కార్మికుల సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సంఘ నాయకులు యాజమాన్యానికి వివరించారు. ముఖ్యంగా ఎండాకాలంలో సిఎస్టి పరిసర ప్రాంతాల్లో దుమ్ము తీవ్రంగా వ్యాపిస్తూ కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని తెలిపారు. దుమ్ము నియంత్రణ కోసం తక్షణమే వాటర్ ట్యాంకర్‌ను కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే, వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పని ప్రదేశాల్లో ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ట్రేడ్ మెన్స్‌కు అవసరమైన పనిముట్లను సమయానికి సరఫరా చేయాలని, క్వాలిటీ విభాగంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా హెచ్ఓడీ పైడిశ్వర్‌తో చర్చించారు. సమస్యల పరిష్కారంపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్శనలో టీబీజీకేఎస్ కోశాధికారి చెల్పురి సతీష్, కేంద్ర నాయకులు పోలాడి శ్రీనివాసరావు, ఫిట్ సెక్రటరీ పుప్పల రవీందర్, నూతి రాజ్‌కుమార్, అనురాగ్ మల్లారెడ్డి, రాజ్‌కుమార్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షణాల్లేకుండానే కబళించే “ఊపిరితిత్తుల వ్యాధులు” – ఆస్తమా ఎలా వస్తుందో తెలుసా

**జీవనశైలి మార్పులు, ఆహార అలవాట్లలో మార్పులు**

**అనివార్యం – నిపుణులు ఏమంటున్నారో మీ కోసం!**



నీరు, ఆహారం లేకుండా కొద్దిరోజులు బతకొచ్చేమో! కానీ, శ్వాస తీసుకోకుండా ఒక్క క్షణమైనా ఉండలేం. మనం పుట్టినప్పటి నుంచి ఊపిరితిత్తులు ఈ పనిలోనే నిమగ్నమవుతాయి. శరీరంలోని అన్ని కణాలు, కణజాలాలకు రక్తం ద్వారా ఆక్సిజన్ అందిస్తాయి. అంతేకాదు, కణాలు ఆక్సిజన్ ను వాడుకున్నాక వాటి నుంచి పుట్టుకొచ్చే కార్బన్ డయాక్సైడ్ వంటి వాయువులను బయటకు పోయేలా చేసేవీ ఊపిరితిత్తులే. శరీరంలో ఇంతటి ముఖ్యమైన అవయవానికి జీవనశైలి, ఆహారపు అలవాట్లతో పాటు వాతావరణ కాలుష్యం దెబ్బతీస్తుంది. ఈ క్రమంలో లంగ్స్ కు ప్రధానంగా వచ్చే సమస్యలు? ఇన్ని అవరోధాలు దాటి అవి ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం!

గుల్లవుతున్న యువత ఊపిరితిత్తులు :

దేశ వ్యాప్తంగా ఏటా 81,700 కేసులతో యువతను లంగ్ క్యాన్సర్ కబళిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొన్ని ఊపిరితిత్తుల వ్యాధులు ప్రారంభ దశలో ఎటువంటి స్పష్టమైన లక్షణాలను చూపవు. అందుకే వీటిని ‘సైలెంట్ కిల్లర్స్‘ అంటారు. ఒకప్పుడు వృద్ధులకు వచ్చేవిగా మాత్రమే భావించే ఊపిరితిత్తుల క్యాన్సర్, సీవోపీడీ, టీబీ వంటివి ఇప్పుడు యువకుల్లోనూ కనిపిస్తున్నాయి. అంతేకాకుండా, స్లీప్ అప్నియా, బ్రోన్కైటిస్, పల్మనరీ ఫైబ్రోసిస్ లాంటి ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

ఆస్తమా, న్యుమోనియా వంటి జబ్బులు :

ఈ రెండు వేరువేరుగా ఉంటుంది. ఆస్తమా దుమ్ము, మొక్కల పుప్పొడి రేణువులు, పెంపుడు జంతువుల నుంచి డాంప్రస్ వల్ల కొంతమందికి ఆస్తమా వస్తుంది. కొంతమందికి వారసత్వం ద్వారా 40-50 శాతం ద్వారా సంక్రమించవచ్చు. కానీ, న్యుమోనియా అనేది వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక రకమైన ఇన్ఫెక్షన్. సీజనల్ ఫ్లూ ద్వారా న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంది. ఇది ఊపిరితిత్తులలోని గాలి గదులను (గూశ్రీజవశీశ్రీఱ) శ్లేష్మంతో నిండిపోతుంది. ఫలితంగా, ఆక్సిజన్ లెవల్స్ తగ్గిపోవడం, ఆయాసం వస్తుంది.

వాయు కాలుష్యం :

పొగమంచులో మార్నింగ్ వాకింగ్ వెళ్లేవారు, కాలుష్యభరిత ప్రాంతాల్లోని పాఠశాల్లో కూర్చొనే విద్యార్థులు, ట్రాఫిక్ లో రోజువారీ ప్రయాణాలు చేసేవారు, ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే విషపూరితమైన గాలిని పీలుస్తున్నారు. దీనివల్ల ఊపిరితిత్తులు చిన్న వయసులో గుల్లవుతున్నాయంటున్నారు నిపుణులు. ఇలా కాలుష్యం వల్ల లంగ్ క్యాన్సర్, బ్రోన్కైటిస్, సీవోపీడీ, ఆస్తమా లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, బయటిగాలి మాత్రమే కాదని, వంటింట్లో వెలువడే వాయువులూ కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని వివరిస్తున్నారు.

స్మోకింగ్ :

సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులకు కలిగే నష్టం చాలా తీవ్రమైనది. స్మోకింగ్ చేసినప్పుడు అది గుండె, మెదడుకు సంబంధించిన రక్తనాళాలపై ప్రభావం చూపిస్తుంది. తద్వారా హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ పెరుగుతుంది. సిగరెట్ పొగలో 4000 నుంచి 5000 రకాల హానికరమైన రసాయనాలు ఉంటాయి. వీటిలో కనీసం 70-80 రకాల క్యాన్సర్ వ్యాధులకు కారణమవుతాయట. ఈ క్రమంలో రోజుకు ఒక్క సిగరెట్ తాగినా లంగ్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీన్ని మానేస్తే పదేళ్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం 50 శాతం తగ్గుతుందని అనేక అధ్యయనాల్లో వెల్లడైందని చెప్తున్నారు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసా :

కాలుష్యం, కఫం, ఇతర మలినాలు లోపలికి వెళ్లి ఊపిరితిత్తులను దెబ్బతీస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు లంగ్స్ ను శుభ్రంగా ఉంచుకోవాలి. లంగ్స్ వాటంతట అవే శుభ్రమవుతాయి. అయితే, జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లతో ఈ సహజ ప్రక్రియ మరింత మెరుగవుతుంది. దీర్ఘశ్వాస తీసుకోవడం, మైండ్‌ఫుల్ బ్రీతింగ్ ద్వారా లంగ్ కెపాసిటీ పెరుగుతుంది. ఊపిరితిత్తులకు అందే ఆక్సిజన్ మోతాదు మెరుగవుతుంది. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచాలి. అప్పుడు ఊపిరితిత్తుల్లోని కఫం కరిగిపోతుంది. మలినాలు బయటకు పోతాయి. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ని ఉపయోగించాలి. అల్లం, పసుపు, నిమ్మజాతి పండ్లు, ఆకుకూరలు, క్యారెట్లు, హెర్బల్ టీలు యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఊపిరితిత్తుల్లోని మలినాలను శుభ్రం చేస్తాయి. వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి కార్డియో ఎక్సర్ సైజ్ లు ఊపిరితిత్తులను దృఢంగా మారుస్తాయి. యోగా కూడా మంచి ఫలితాన్నిస్తుంది. యూకలిప్టస్, పుదీనా ఆకులను వేసి మరిగించిన నీళ్లతో ఆవిరి పట్టుకుంటే కఫం తొలగిపోతుంది. ఇవి అప్పటికప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని తొలగిస్తాయి. నిత్యం కాలుష్యంలో పనిచేసే కార్మికులు వెంటిలేషన్ బాగుండేలా చూసుకోవాలి. హానికరమైన పొగలను బయటకు పంపే ఎగ్జాస్ట్ ఫ్యాన్స్ ఉపయోగించాలి. గాలిలోని ధూళిని నిరోధించడానికి చీ95 మాస్క్‌లు లేదా రసాయన పొగలను అడ్డుకునే హాఫ్ ఫేస్/ఫుల్ ఫేస్ రెస్పిరేటర్లను తప్పనిసరిగా ధరించాలి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పరీక్షించడానికి ఏటా పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## తెలంగాణలో కమలం ఎదుగుతోందిడ కానీ గెలుస్తుందా



2026 ఫిబ్రవరి 11న జరిగిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భారతీయ జనతా పార్టీకి ఒక రియాలిటీ చెక్ లాంటివి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలిచి, 35% ఓట్ షేర్‌తో దూసుకుపోయిన బీజేపీకి, ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ఒక గట్టి ఎదురుదెబ్బగా నిలిచాయి..

తెలంగాణలో బీజేపీ ఎదుగుదల ఒక ఎత్తుపల్లాలు లేని ప్రయాణం కాదు. ఓట్ల శాతం పెరుగుతున్నా, అధికారం అనే ‘మ్యాజిక్ ఫిగర్’ ఎందుకు అందడం లేదనే అంశాన్ని గణాంకపరంగా, సామాజిక కోణంలో విశ్లేషిస్తే తప్ప నిజాలు తెలియవు..

ఓటు షేర్ వర్సెస్ సీట్ల మార్పిడి

రాజకీయాల్లో ఓట్ల శాతం పెరగడం ఒకెత్తు, అవి సీట్లుగా మారడం మరొక ఎత్తు. బీజేపీ ఓట్లు ప్రధానంగా ఉత్తర తెలంగాణ (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్) హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి. నల్గొండ, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లాల్లో బీజేపీకి ఇప్పటికీ 10% కంటే తక్కువ ఓట్లు వచ్చే నియోజకవర్గాలు డజన్ల సంఖ్యలో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్త సగటు ఓటు శాతం (35%) చూసి మురిసిపోయినా, ఈ దక్షిణ జిల్లాల్లో ఓట్లు పెరగనంత కాలం అసెంబ్లీలో మెజారిటీ (60 సీట్లు) రావడం అసాధ్యం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 7% ఓట్లతో కేవలం ఒకే ఒక ఎమ్మెల్యే గెలువగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 14% ఓట్లతో 8 మంది ఎమ్మెల్యేలు గెలిచారు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 35% ఓట్లతో 8 ఎంపీ సీట్లు గెలుచుకుని సత్తా చాటింది. పైన చూస్తే ఓటు శాతం పెరుగుతోంది కానీ, అసెంబ్లీలో సీట్ల సంఖ్య 10 దాటడం లేదు.. దీనర్థం బీజేపీ ఓట్లు పెరుగుతున్నాయి కానీ అవి గెలుపు అంచు వరకు చేరడం లేదు.

సామాజిక సమీకరణాలు..

తెలంగాణ సమాజం కుల రాజకీయాలకు, అస్తిత్వ పోరాటాలకు పెట్టింది పేరు.. బీజేపీ ‘బీసీ ముఖ్యమంత్రి‘ నినాదాన్ని తెచ్చినప్పటికీ, క్షేత్ర స్థాయిలో ఉన్న బలమైన బీసీ ఉప-కులాలు (మున్నూరు కాపు మినహా, యాదవ, పద్మశాలి, గౌడ మొదలైనవి) ఇంకా పూర్తిస్థాయిలో బీజేపీ వైపు మళ్లలేదు. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ సీట్లలో బీజేపీ ప్రదర్శన చాలా బలహీనంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 13-14% ఉన్న ముస్లిం ఓటర్లు బీజేపీని ఓడించే క్రమంలో వ్యూహాత్మకంగా కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ వైపు వెళ్తున్నారు. ఇది దాదాపు 30 – 40 నియోజకవర్గాల్లో బీజేపీ గెలుపు అవకా శాలను దెబ్బతీస్తోంది. హైదరాబాద్ దాని చుట్టుపక్కల ఉన్న సెటిలర్లు (ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన వారు) 2024 లోక్‌సభలో బీజేపీకి అండగా నిలిచారు. కానీ, అసెంబ్లీ విషయానికి వస్తే వారు స్థానిక భద్రత, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపు తున్నారు. అభివృద్ధి ఎజెండా కంటే భావోద్వేగ ఎజెండా ఎక్కువైనప్పుడు తటస్థ ఓటర్లు దూరం జరుగుతున్నారు.

దెబ్బ తీస్తున్న ప్రణాళిక లేమి..

లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు దేశ ప్రయోజనాలు, నరేంద్ర మోడీ నాయకత్వం వైపు చూశారు.. కానీ మున్సిపల్ ఎన్నికల నాటికి సీన్ మారింది. మున్సిపాలిటీల్లో డ్రైనేజీ, రోడ్లు, నీటి సరఫరా వంటి అతి సామాన్యమైన సమస్యలు ప్రధానం. బీజేపీ ప్రచారం ఇంకా జాతీయవాదం, కేంద్ర పథకాల చుట్టూనే తిరుగుతోంది. కానీ, గల్లీ స్థాయి సమస్యలపై స్థానిక ప్రజల్లో నమ్మకం కలిగించలేకపోయింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు దశాబ్దాలుగా గ్రామాల్లో, వార్డుల్లో బలమైన నెట్‌వర్క్ ఉంది. బీజేపీకి చాలా చోట్ల వార్డు స్థాయి నాయకులు లేకపోవడం, కొత్తగా చేరిన వారిపైనే ఆధారపడటం మైనస్‌గా మారింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలు, పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల వంటి హామీలు ఓటర్లను ఆకర్షించాయి. అసెంబ్లీ ఓటమి తర్వాత కుంగిపోతుందని భావించిన బీఆర్ఎస్, మున్సిపల్ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుంది. పట్టణ ఓటర్లలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌కు పడకుండా, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీలి పోయింది. గతంలో పట్టణాల్లో బీజేపీకి ఏకపక్షంగా పడే ఓట్లు, ఈసారి బీఆర్ఎస్ బలమైన అభ్యర్థుల వల్ల పక్కకు మళ్లాయి.. దీనివల్ల లాభం చేకూరింది మాత్రం కాంగ్రెస్‌కే. రాష్ట్ర బీజేపీలో నాయకత్వ మార్పులు, అంతర్గత విభేదాలు ఈ ఎన్నికలపై స్పష్టమైన ప్రభావం చూపాయి. హైద రాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి నగరాల్లో మధ్యతరగతి ఓటర్లు, సెటిలర్లు బీజేపీకి వెన్నె ముకగా ఉండేవారు. కానీ ఈ ఎన్నికల్లో వారు స్థిరత్వం వైపు మొగ్గు చూపారు.

నేర్చుకోవాల్సిన పాఠాలు..

మున్సిపల్ ఫలితాలు బీజేపీకి ఒక హెచ్చరిక. బీజేపీ తెలంగాణలో అధికారం చేపట్టాలంటే కేవలం హిందుత్వ లేదా మోడీ ఇమేజ్ సరిపోదు.. పైనుంచి వచ్చే మోడీ ఇమేజ్ ఓట్ల శాతాన్ని పెంచగలదు కానీ కింద పటిష్టమైన పునాది లేనిదే అధికారాన్ని అందించలేదు.. ప్రస్తుతం పట్టణ ఓటర్లు కేవలం భావోద్వేగాల కంటే, నిత్య జీవితంలో ఎదురయ్యే మౌలిక వసతులకే పెద్దపీట వేస్తున్నారని ఈ ఎన్నికలు నిరూపించాయి. అతిగా హిందుత్వ, జాతీయవాదం అజెండా కాకుండా, అభివృద్ధి నిధుల వినియోగం పై ప్రభుత్వంపై పోరాటాలు చేస్తూ, దక్షిణ తెలంగాణపై ప్రత్యేకమైన శ్రద్ధ కనబరుస్తూ, సంస్థాగతంగా వార్డు స్థాయి కమిటీలను ఏర్పరుస్తూ, బూత్ స్థాయి నుండి కేడర్ బలోపేతం చేస్తూ, ఒంటరి పోరాటం కాకుండ భావసా రూప్యత గల చిన్న వర్గాలను కలిపి తనదైన శైలిలో ముందుకెళ్తే అధికారం అసాధ్యమేమి కాదు.. -డాక్టర్. కేశవులు బి. ఎండీ. (సైకియాట్రీ)

## సుంకాల తగ్గింపుతో ఎగుమతుల్లో భారత్ ఆధిపత్యం- బంగ్లాదేశ్, చైనా, పాక్‌కు భారీ దెబ్బ

**అమెరికాతో భారత్ కొత్త వాణిజ్య ఒప్పందం–**

**ఆసియా ఎగుమతి మార్కెట్‌లో టాప్ లో భారత్**



ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య ఒప్పందానికి ఎట్టకేలకు తెరపడింది. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో ఆసియా ఎగమతి మార్కెట్‌లో చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నాళ్లు 50శాతం టారిఫ్‌లతో ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌కు దూరంగా భారత్, సుంకాల తగ్గింపుతో ముందంజలోకి దుసుకొచ్చింది.

మొదటి స్థానంలో భారత్

అమెరికా సవరించిన టారిఫ్‌లతో భారతీయ ఎగుమతిదారులకు ఏకంగా 32 శాతం పన్ను భారం తగ్గింది. ఇది భారత ఎగుమతులకు భారీ ఊరట అని చెప్పాలి. భారత్ ఆసియా ఎగుమతి మార్కెట్‌లో మొదటి స్థానంలో నిలిచింది. ఎగుమతుల్లో ప్రాంతీయ ప్రత్యర్థులైన చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంకల కంటే మెరుగైన స్థానంలో నిలిచింది. ఈ డీల్ ముందు వరకు ఆసియాలోనే భారీగా అమెరికా టారిఫ్‌లను ఎదుర్కొన్న దేశం భారత్. ఒక్కరాత్రిలో అది తలకిందులైంది. ఇప్పుడు 18శాతంతో అతి తక్కువ సుంకాలు విధిస్తున్న దేశాల జాబితాలో టాప్‌లోకి వచ్చేసింది. ప్రస్తుతం పాకిస్థాన్‌పై 19శాతం, శ్రీలంకపై 20శాతం, బంగ్లాదేశ్‌పై 20శాతం, వియత్నాంపై 20శాతం, ఇండోనేషియా, మలేసియా, థాయ్‌లాండ్‌పై 19శాతం చొప్పున, చైనాపై 34శాతం సుంకాలు అమల్లోకి ఉన్నాయి. చైనాపై భారత్ కంటే దాదాపు రెట్టింపు టారిఫ్‌లు అమల్లో ఉండటం గమనార్హం. అయితే ఆసియాలో అఫ్ఘనిస్థాన్ ఒక్కటే భారత్ కంటే తక్కువ టారిఫ్‌లు 15శాతం ఎదర్కొంటోంది. కానీ, ఆసియా ఎగుమతి మార్కెట్‌లో అఫ్ఘనిస్థాన్ భారత్‌కు ఏ మాత్రం పోటీ కాదు.

భారత్‌కు ప్రయోజనాలు ఇవే

టారిఫ్‌ల తగ్గింపుతో అమెరికా మార్కెట్లో భారతీయ ఉత్పత్తులు చౌకగా లభించి, ఎగుమతులు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, పాదరక్షల వంటి కీలక రంగాలలో వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీ పడుతున్న భారతీయ కంపెనీలకు భారీ ఊరట కలగనుంది. టెక్స్‌టైల్స్, జెమ్స్, జ్యువెలరీ, ఫార్మా రంగాలు అమెరికా మార్కెట్‌లో మరింత పోటీనిస్తాయి. సుంకాల సవరింపు తర్వాత ఆసియా ఎగుమతి మార్కెట్‌లో చైనాతో పోలిస్తే భారత్ ఇప్పుడు చాలా బలీయమైన స్థితిలో ఉంది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలను తమ తయారీ కేంద్రాలను చైనా నుంచి భారత్‌కు మార్చేలా ప్రోత్సహిస్తుంది. భారత్ కూడా అమెరికా ఉత్పత్తులపై ఉన్న సుంకాలను, అడ్డంకులను తొలగించి, ‘జీరో‘ స్థాయికి తీసుకెళ్లడానికి ఒప్పుకున్న నేపథ్యంలో ఇరు దేశాల వాణిజ్యం కొత్త పుంతల తొక్కనుంది.

ప్రధాని నరేంద్ర మోదీతో జరిపిన 30 నిమిషాల ఫోన్ సంభాషణ అనంతరం, భారత్ నుంచి వచ్చే ఎగుమతులపై సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. గత ఏడాది కాలంగా భారత్ నుంచి అమెరికాకు వెళ్లే ఉత్పత్తులపై మొత్తం 50 శాతం వరకు సుంకాల భారం పడుతోంది. ఇందులో 25శాతం పరస్పర సుంకాలు కాగా, రష్యా నుంచి ఆయిల్ కొంటున్నామన్న కారణంతో మరో 25శాతం టారిఫ్‌లను అదనంగా ట్రంప్ భారత్‌పై విధించారు. అయితే తాజా డీల్‌లో భాగంగా అదనపు సుంకాలను పూర్తిగా తొలగించిడమే కాకుండా, పరస్పర టారిఫ్‌లను 18శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

సుంకాల తగ్గింపుపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి చేస్తే, అది ప్రజలకు మేలు చేయడమే కాకుండా, పరస్పర ప్రయోజనకరమైన సహకారం కోసం అపారమైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ట్రంప్ నాయకత్వం చాలా కీలకమని వ్యాఖ్యానించారు. శాంతి కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ట్రంప్‌తో కలిసి పని చేస్తామని చెప్పారు.

## కుమ్మెర మల్లన్న జాతరలో దాడి ఘటనకు

# ఖండించిన మంత్రి పొన్నం ప్రభాకర్...



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో ఘటించిన మల్లన్న జాతరలో రజక కుటుంబంపై దాడి ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు లింగ, మత, ప్రాంతం, రాజకీయ పార్టీ వంటి ఎటువంటి కారణాలూ సంబంధం లేకుండా పైశాచికంగా ఎదురయ్యిందని మంత్రి తెలిపారు. చిన్న వయసు పాప మృతి చెందిన ఈ ఘటనపై మంత్రి బాధ వ్యక్తం చేశారు. పాప మృతికి కారణమైన వారిపై తగిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి రాజకీయ, కుల, మతా భేదాలు తలపెట్టకుండా, న్యాయం జరిగే విధంగా ప్రతి చర్య ప్రభుత్వం చేపడతుందని ఆయన తెలిపారు. మంత్రి వెల్లడించినట్టు, బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు అందించనుంది. ఎక్కడా ఇబ్బందులు కలిగే పరిస్థితులు రాకుండా చూడటం, ప్రభుత్వ పరిపాలనలో న్యాయ సమతుల్యతను ఖాయం చేయడం ప్రధానంగా జరిగితేనే ఈ సంఘటనకు సరైన పరిష్కారం సాధించవచ్చని చెప్పారు. ఈ విషయంలో కేసును డీజీపీతో సంప్రదించి, కఠినచర్యలు తీసుకునే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించినట్టు మంత్రి చెప్పారు. భద్రతా, న్యాయ వ్యవస్థ సకాలంలో స్పందిస్తూ బాధితులకు సరైన సహాయం అందిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# దుద్దిల్ల శ్రీనుబాబుకు ఘనంగా జన్మదిన వేడుకలు...



మంథని//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** మంథనిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదానం చేసి రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, ఎల్లంకి వంశీ, పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, మాజీ చైర్ పర్సన్ శ్రీరశీభట్ల సంతోషిని, రాష్ట్ర విద్యుత్ బోర్డ్ సభ్యుడు శశి భూషణ్ కాచే, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్,మాజీ వార్డ్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు బండ కిషోర్ రెడ్డి, మంథని సత్యం, మంథని రాకేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయ సాదనలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తోడుగా సోదరుడు శ్రీనుబాబు నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలలో తోడు ఉంటున్నారని వారు గుర్తు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పని చేస్తూ,ఆపదలో ఉన్న వారికి ఆపద్భశీదవుడు దుద్దిల్ల శ్రీను బాబు అని అన్నారు. అర్ధరాత్రి యువతకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న నిస్వార్ధ సేవకుడు శ్రీనుబాబు అని అన్నారు .

# ఆకతాయిలు భయబ్రాంతులకు గురి చేస్తున్నారు...

## 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి...

మంథని రూరల్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్ 6వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి కొందరు ఆకతాయిలతో కలిసి అక్కడ ఉన్న అధికార పార్టీకి చెందిన నాయకులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి సోమవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్, చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్కు ఫిర్యాదు చేశారు. బోయిన్ పేట్ ఇందిరమ్మా ఇండ్ల లబ్ది దారులను తప్పుదొవ పట్టిస్తూ స్థానిక కౌన్సిలర్ కు వీటి విషయంలో ఎలాంటి సంబంధం లేదని మొత్తం మేమే చూసుకుంటాము అని వాట్సఅప్ గ్రూపుల్లో పోస్టులు పెడుతున్నట్లు వారికి తెలిపారు. అంతటితో ఆగకుండా ఇల్లులు కట్టే మేస్త్రి కి సంబంధిత అధికారులకు నేరుగా పోస్టులు పెడుతున్నారని ఆమె ఆరోపించారు. స్థానిక బడా నాయకులతో ఫోన్ లు చేపించి ఇక్కడ ఎలాంటి ఇల్లులు కట్టొద్దు మీరు రావద్దు అని ఎవరి ఇల్లులు వారే స్వంతగా కట్టుకోవాలి అని బెదిరింపులకు గురిచేస్తూన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మంత్రి శ్రీధర్ బాబు ఆఖతాయిలతో కలసి బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి బోయిన్ పేట్ గ్రామ ప్రజల గౌరవాన్ని కాపాడాలని ఆమె కోరారు. వెంటనే స్పందించిన చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఇలాంటివి సహించేది లేదని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని తెలపడం సంతోషం కలిగించిందన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు

# హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన సదస్సు..




ఓదెల//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** రోడ్డు ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడేందుకు రూపొందించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. పోత్కపల్లిలో ఈరోజు ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించడంలో ప్రాముఖ్యతను చర్చించే ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్.ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి మాత్రమే కాక, వెనుక కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఇది కేవలం చట్టపరమైన హోర్యత మాత్రమే కాక, ప్రాణ రక్షణకు కూడా అత్యంత ముఖ్యమని వివరించారు. అలాగే, మార్క్ ఉన్న నాణ్యత ఉన్న హెల్మెట్లను మాత్రమే వాడాలని, కేవలం జరిమానా తప్పించుకునేందుకు హెల్మెట్ వాడకూడదని సీఐ సూచించారు. వాహనంలో ప్రయాణించే నాలుగు సంవత్సరాలు దాటిన పిల్లలు కూడా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. సదస్సులో పోలీస్ సిబ్బంది రాము, రాజేందర్, రమేష్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామస్థులు మరియు స్థానిక వాహన దారులు పాల్గొన్నారు. సదస్సు ద్వారా, అనుకోని రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు కాకుండా, హెల్మెట్ ప్రాణ రక్షణలో ఎంతగా సహాయపడుతుందో వివరించబడింది. పోలీసు అధికారులు భవిష్యత్తులో ఈ-ఖుఝుతీవఅవం కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, గ్రామస్థులలో రోడ్డు భద్రతపై సజాగ్రత పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఉద్యోగస్తుల ఆరోగ్య పథకానికి టీఎన్జీవో సంఘం కృతజ్ఞతలు...




నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కేబినెట్ మంత్రివర్గం కొత్తగా ప్రవేశ పెట్టిన ఉద్యోగస్తులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య పథకంకి నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో సంఘం హర్షం వ్యక్తం చేసింది. నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు మరియు ఉద్యోగ జేఏసీ చైర్మన్ బావండ్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఎండి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లించడం, ప్రత్యేక డైరెక్టరేట్ మంజూరు, ఉద్యోగుల కోటి బీమా సదుపాయం వంటి నిర్ణయాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆరోగ్య పథకం ద్వారా ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక భారంగా మారిన వైద్య ఖర్చులను తగ్గించుకొని, సముచిత వైద్య సేవలు పొందగలుగుతారని ఆయనల హర్షం వ్యక్తం చేశారు. ఇక రాబోయే రోజుల్లో 51% ఫిట్మెంట్ తో 2023 జులై 1 నుండి అమలు, పెండింగ్ డి.ఏ మంజూరు, పెండింగ్ బిల్లుల బకాయిలు జమ వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు వై.బాలరాజ్, పున్నారెడ్డి, రాజ్ కుమార్, రాములు, రెడ్డి రామ్, మధుసూదన్ రెడ్డి, సురేష్ కుమార్ కుమార్, కళ్యాణ్ కృష్ణారావు, చెన్నకేశవులు, యాదగిరి, కృష్ణయ్య, కొట్ర బాలాజీ, అరుణ, శివరత్నమ్మ, లక్ష్మీ కుమారి, రాజవర్ధన్ రెడ్డి తదితరులు, అలాగే సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటర్, టెన్త్ పరీక్షలకు భద్రతా ఏర్పాట్లు పూర్తి...





నాగర్ కర్నూల్/ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు, అలాగే మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడే పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లతో సిద్ధమైంది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ అంశంపై ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. అమరేందర్, దేవ సహాయం, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరీక్షలను ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సౌకర్యవంతంగా చేరేలా, అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయి, సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షలకు జిల్లా మొత్తం యంత్రాంగం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు మొదటి సంవత్సరం 7,557 మంది, రెండో సంవత్సరం 7,616 మంది కలిపి మొత్తం 15,173 మంది విద్యార్థులు హాజరు కానుండగా, పదో తరగతి పరీక్షలకు 10,683 మంది, వీటిలో 5,264 మంది బాలురు,5,394 మంది బాలికలు పాల్గొనబోతున్నారని తెలిపారు. జిల్లాలోని 257 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరై ఉంటారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే, ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం, పోలీసు బందోబస్తు వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్ఓ రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చెప్పినట్లు, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మౌలిక వసతులు, అనుకూల వాతావరణం కల్పిస్తూ పరీక్షలు సజావుగా పూర్తిచేయడానికి అన్ని శాఖల మధ్య సమన్వయం కొనసాగుతోంది. ఈ ఏర్పాట్లతో నగరంలో ఈ సీజన్‌లో ఇంటర్, టెన్త్ పరీక్షలు సమస్యల భద్రతా చర్యలతో సజావుగా నిర్వహించబడే అవకాశముందని అధికారులు విశ్లేషిస్తున్నారు.

# సర్కిల్ సాబ్ పై తగ్గేదే లే అంటున్న వకీల్ సాబ్ లు...

రాజధానికి చేరుకొనున్న సర్కిల్ సాబ్ పంచాయతీ...!

గందరగోళంగా సర్కిల్ సాబ్ గల్లీ గాలి పంచాయతీ...

న్యాయ వ్యవస్థలో న్యాయం కోసం న్యాయవాదుల పోరాటం...






గోదావరిఖని//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** గోదావరిఖని ప్రాంతంలో సీఐ ఇంద్రసేనా రెడ్డి వ్యవహారం రోజురోజుకూ ఉద్రిక్తతకు దారితీస్తోంది. న్యాయ వాదులపై జరిగిన అన్యాయానికి నిరసనగా గోదావరిఖని బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు గత పది రోజులుగా కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. సర్కిల్ సాబ్ పై తగ్గేదే లే" అంటూ న్యాయ వాదులు గట్టిగా హెచ్చరిస్తూ ఈ వ్యవహారాన్ని రాజధానికి తీసుకెళ్లాలని నిర్ణయించుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. వివరాల్లోకి వెళితే, ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం కోర్టు పనులు ముగించుకుని తన నివాసానికి వెళ్తున్న న్యాయవాది తిలక్‌ను గోదావరిఖని × టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి తన గన్‌మెన్ ప్రవీణ్‌తో కలిసి అడ్డుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తిలక్ వద్ద ఉన్న రూ.47,500 వివాహ వివాద పరిష్కారానికి సంబంధించినదని, కోర్టులో సమర్పించాల్సిన డబ్బు అని వివరించినప్పటికీ చట్ట ప్రక్రియను పాటించకుండా తనపై దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. అంతే కాకుండా సీఐ తన మొబైల్ ఫోన్‌ను బలవంతంగా స్వాధీనం చేసుకుని క్లయింట్లతో మాట్లాడి తాను ఓటర్లకు డబ్బు పంచుతున్నాడని తప్పుడు ప్రచారం చేశారని తిలక్ తెలిపారు. దీని వల్ల తన వృత్తిపరమైన ప్రతిష్టకు భంగం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను ప్రశ్నించిన సమయంలో సీఐ గన్‌మెన్ తనపై భౌతిక దాడి చేసి నుదిటిపై గాయాలు కలిగించారని తిలక్ ఆరోపించారు. అనంతరం తనను మున్సిపల్ కార్యాలయానికి తీసుకెళ్లి పంచనామా తయారు చేసినప్పటికీ దాడి వివరాలను నమోదు చేయలేదని, అక్కడ ఉన్న ఇతర న్యాయవాదులు పలుమార్లు కోరినా వాటిని విస్మరించారని తెలిపారు. అదే రోజు రాత్రి గోదావరిఖని × టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి రసీదు ఇవ్వలేదని, ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తాను దళిత న్యాయవాదిగా ఎదుర్కొన్న ఈ ఘటన అధికార దుర్వినియోగం, భౌతిక దాడి, బహిరంగ అవమానం, బెదిరింపు కిందకు వస్తుందని, ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం అట్రాసిటీ కేసుగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సీఐ ఇంద్రసేనా రెడ్డి, గన్‌మెన్ ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు కోర్టు విధుల బహిష్కరణ కొనసాగిస్తామని ప్రకటించారు. అలాగే ఈ ఘటనపై హైకోర్టులో బార్ అసోసియేషన్ తరపున పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి, మంత్రులు, డీజీపీ, ఐజీ మరియు ఇతర ఉన్నతాధికారులను ప్రత్యక్షంగా కలసి ఫిర్యాదు చేయాలని, ప్రతి రోజు ఒక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ క్రమంలో సర్కిల్ సాబ్ పంచాయతీ రాజధానికి చేరుకోవడం ఖాయమని న్యాయవాదులు తెలిపారు. మొత్తానికి గోదావరిఖనిలో ప్రారంభమైన ఈ గల్లీ స్థాయి వివాదం ఇప్పుడు రాష్ట్ర స్థాయికి చేరుకుంటుండగా, న్యాయ వ్యవస్థలో న్యాయం కోసం న్యాయ వాదుల పోరాటం తీవ్రతరం అవుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా ఎల్లమ్మ అమ్మవారి

# విగ్రహ ప్రతిష్టా మహోత్సవం...



ఓదెల//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** ఓదెల మండలంలోని మడక గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో శ్రద్ధా భక్తి పరంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎల్లమ్మ పట్నాల కార్యక్రమం సాహిత్య, సంగీత, సంప్రదాయ ఉత్సవాలతో ఘనత సాధించింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరై విశిష్ట పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లిని దర్శించిన దాసరి మనోహర్ రెడ్డి, గ్రామ ప్రజలతో ఆప్యాయంగా కలిసిమెలిసి సంప్రదాయాల పరిరక్షణ, గ్రామ అభివృద్ధి, ప్రజల ఐక్యతపై ప్రత్యేకంగా చర్చించారు. దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, గౌడ కులస్తులు ఆరాధ్యదైవంగా పూజించే చల్లని తల్లి ఎల్లమ్మ అమ్మవారు ప్రతి గ్రామానికి శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. "ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి" అని ఆయన మనస్పూర్తిగా ప్రార్థించారు. అదేవిధంగా, గౌడ కులస్తుల సంక్షేమం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో గౌడ సమాజానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం కలిగి ఉన్నదని ఆయన గుర్తుచేశారు. గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినదని కూడా పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఓదెల బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గోపరపల్లి సర్పంచ్ రవి యాదవ్, గౌడ సంఘం నాయకులు రంగు కుమార్, కొక్కిస రామచందర్ గౌడ్, మ్యాడగోని మొగిలి, మ్యాడగోని రమేష్ గౌడ్, అలాగే మహేష్, వీరస్వామి, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, కృష్ణ, లసుమయ్య, కుమారస్వామి, పర్శరాములు, శ్యామ్, అజయ్, వినయ్, శ్రావణ్, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు మరియు గౌడ కులస్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిలుపుకున్నారు. ఈ ఉత్సవం ఎల్లమ్మ అమ్మవారి భక్తి, గౌడ కులస్తుల ఐక్యత, సంప్రదాయ పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది.

## బాండెడ్ లేబర్ కోసం లీగల్ అవేర్నెస్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రావ్ కమ్యూనిటీ హాల్ లో నేషనల్ ఆదివాసి సంస్థ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ సౌజన్యంతో బాండెడ్ లేబర్ కోసం లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి ఏ. శ్రీదేవి, సెక్రటరీ, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్, హాజరై పాల్గొన్నారు. ముఖ్యంగా, మహారాష్ట్రలోని పర్బాని జిల్లా వనపట్ల గ్రామానికి చెందిన బూష పాక ఎర్రయ్య చెర గుంపు వలస కూలీలను, తెలకపల్లి మండలానికి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ చొరవ ద్వారా జనవరి 23, 2026న విడిపించారని వివరించారు. శ్రీమతి శ్రీదేవి, కార్యక్రమంలో ప్రత్యక్షంగా వారితో మాట్లాడుతూ, బాండెడ్ లేబర్ నుండి బయటపడే మార్గాలు, జీవితంలో ఉన్నతంగా జీవించే పద్ధతులు, చిన్నపిల్లలను పనిలో పెట్టకూడదని, బాల్య విద్యను కొనసాగించాలి అని వివరించారు. అలాగే, పిల్లలకు బాల్య వివాహాలు జరగకుండా చూడాలి, వారి ఆరోగ్యం, విద్యపై జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో ప్రతి లేబర్ కార్డ్ యొక్క ప్రాముఖ్యత,ఉపయోగాలు గురించి కూడా వివరించి, లీగల్ సహాయం కావాలంటే సంస్థలు అందిస్తాయని తెలిపారు. అదే విధంగా, ఆధార్ మరియు బ్యాంకు అకౌంట్ల ప్రాముఖ్యతను వివరించి, అవసరమైతే నేషనల్ ఆదివాసి సంస్థ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ వారు ఎన్రోల్మెంట్ చేయిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్నారు: శ్రీ శ్రీరామ్ ఆర్య, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, లక్ష్మణ్ రావు, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్, ఏ ల్ ఓ రాజ్ కుమార్, డిసి పీ వో శ్రీశైలం, సి ఐ శంకర్, నేషనల్ ఆదివాసి సంస్థ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఉద్యోగులు మరియు బాండెడ్ లేబర్. ఈ కార్యక్రమం ద్వారా నాగర్ కర్నూల్ లో బాండెడ్ లేబర్ సమస్యపై అవగాహన పెంచడం, వారిని చట్ట పరంగా రక్షించడానికి మద్దతు అందించడం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.ం


# దీర్ఘకాలిక వ్యాధులపై ఇంటింటి విచారణ...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపర్చడం లక్ష్యంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులపై ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామ పరిధిలోని రామ్ రెడ్డి పల్లి తండాలో పెద్ద మోదునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఈ సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సృజన, ఎమ్మెల్యే హెచ్‌పి డాక్టర్ సాయి కంఠ, ఏఎన్ఎం లక్ష్మీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు. తండాలోని ప్రతి ఇంటిని సందర్శించిన బృందం, కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులు, వారి జీవనశైలిపై వివరాలు సేకరించింది. ముఖ్యంగా ఒకరి నుంచి మరొకరికి అంటుకోని దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బిపి, గుండె జబ్బులు, శ్వాస సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలను నమోదు చేశారు. సర్వే సందర్భంగా గుర్తించిన రోగులకు తగిన వైద్య సలహాలు, జీవనశైలి మార్పులపై సూచనలు అందజేశారు. వ్యాధులను నియంత్రించడానికి నియమిత ఆహారం, వ్యాయామం, మందుల వినియోగం, పర్యవేక్షణ ఎంత ముఖ్యమో వైద్యాధికారిణి వివరించారు. అలాగే, వ్యాధిగ్రస్తుల వివరాలను ఎన్‌సీడీ పోర్టల్‌లో నమోదు చేసి, తదుపరి వైద్య సేవల కోసం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ జన్యుపరమైన కారణాలు, జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లు కారణంగా ఇటువంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. అయితే తగిన జాగ్రత్తలు తీసుకుంటే బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు ఆరోగ్యశాఖ చేపట్టిన ఈ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అభినందిస్తూ, తమ ఆరోగ్య స్థితి పై అవగాహన కలిగించడంతో పాటు అవసరమైన సలహాలు అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర గ్రామాలలో కూడా ఈ తరహా సర్వేలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల ముందు విద్యార్థులకు

# ఎంపీ డా. మల్లు రవి శుభాకాంక్షలు...



నాగర్‌కర్నూల్/ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎంపీల పోరం రాష్ట్ర కన్వీనర్‌గా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా ఉన్న ఆయన, పరీక్షలకు హాజరుకానున్న ప్రతి విద్యార్థి పూర్తి ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, తాము కష్టపడి చదివిన పాఠాలను ధైర్యంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. పరీక్షల సమయంలో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసికంగా ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని సూచించారు. పరీక్షలు విజయవంతంగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తమ కలలను నిజం చేసుకునే దిశగా ఈ పరీక్షలు ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వాదాలు అందజేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి, రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని విద్యార్థులకు ఎంపీ డా. మల్లు రవి పిలుపునిచ్చారు

## నాగర్‌కర్నూల్ జిల్లా కమ్మెరలో కుల దురహంకార దాడి...

### పసిపాప మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి...



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లాలోని కమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి దర్శనం కోసం వెళ్లిన రజక చంద్రకళ కుటుంబంపై అగ్రకులాల వ్యక్తులు దాడి చేసి రెండు నెలల పసిపాప మృతి చెందడం తీవ్ర విషాదాన్ని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనపై దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ తీవ్రంగా స్పందిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక కులానికి చెందిన చంద్రకళ తన కుమారుడు గణేశ్, కోడలు, కూతురుతో కలిసి మల్లన్న దేవుడి దర్శనానికి వెళ్తుండగా, కొంతమంది అగ్రకులాల వ్యక్తులు కుల దురహంకారంతో వారిని అడ్డుకుని దారుణంగా దాడి చేసినట్లు తెలిసింది. ఈ ఘటనలో బాధితులను బూతులు తిడుతూ క్రూరంగా కొట్టడమే కాకుండా, వారి వద్ద ఉన్న రెండు నెలల పసిపాపపై కూడా కనికరం లేకుండా ప్రవర్తించడం వల్ల పాప ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ఈ ఘటనపై స్పందించిన పోలేపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, కులవివక్ష పేరుతో పసిపాప ప్రాణం తీసిన ఈ దారుణానికి కారణమైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. దోషులను వెంటనే అరెస్టు చేసి గట్టి శిక్షలు విధించాలని, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం, రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ నాయకులు ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులకు కఠిన శిక్షలు విధించి, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## హైదరాబాద్ జిల్లా అంబర్‌పేటలో విషాదం....

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉరి వేసుకుని మృతి...



హైదరాబాద్,ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : హైదరాబాద్ నగరంలోని అంబర్ పేట ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతులు రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), వారి కుమారుడు శశాంక్ (25)గా గుర్తించారు. కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉరి వేసుకుని మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసినట్లు పోలీసులు వెల్లడించారు. అప్పుల భారంతోనే ఈ ఘోర నిర్ణయం తీసుకుని ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే అసలు కారణాలు ఏమిటన్నది పూర్తిస్థాయి దర్యాప్తులో వెలుగులోకి రానుంది.ఘటనతో అంబర్‌పేట ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యుల మృతితో బంధువులు, పరిచయస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## ద్విముఖి హనుమాన్ ఆలయంపై దాడి...



హైదరాబాద్/ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : హైదరాబాద్ నగరంలోని చంద్రాయణగుట్ట బర్కాస్ ప్రాంతంలో గల శ్రీ ద్విముఖి హనుమాన్ మందిరంపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసి హనుమంతుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నగరంలో మతపరమైన ఉద్రిక్తతలకు దారి తీసే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో భద్రతను పెంచి అదనపు పోలీసు బలగాలను మోహరించారు.ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో వరుసగా హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మత సామరస్యాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను కఠినంగా ఖండిస్తూ, దోషులను వెంటనే పట్టుకుని కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు, స్థానికుల వివరాలు సేకరిస్తూ దుండగుల గుర్తింపు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలు, దుండగుల వివరాలు వెలికితీయడానికి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సంఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ, శాంతి భద్రతలు కాపాడాలని ప్రజలను పోలీసులు కోరుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హైదరాబాద్ కోఠి ఏటీఎం కాల్పుల కేసులో కీలక పురోగతి...

### ఉత్తర్ ప్రదేశ్‌లో ఇద్దరు నిందితులు అదుపులోకి తీసుకున్న పోలీసులు...



హైదరాబాద్//ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : హైదరాబాద్ నగరంలోని కోఠి ప్రాంతంలో సంచలనం రేపిన ఏటీఎం కాల్పుల కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఉత్తర్ ప్రదేశ్‌లో దాగి ఉన్న ఇద్దరు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటన నగరంలో భద్రతపై ఆందోళనకు దారితీసిన నేపథ్యంలో నిందితుల అరెస్టు ప్రాధాన్యత సంతరించుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జనవరి 31న హైదరాబాద్‌లోని కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం సమీపంలోని ఏటీఎం వద్ద ఉదయం 7 గంటల సమయంలో ఈ దారుణ ఘటన జరిగింది. రషీద్ అనే వ్యాపారి రూ.6 లక్షల నగదు డిపాజిట్ చేయడానికి ఏటీఎంకు చేరుకున్న సమయంలో అతడిని గమనించిన దుండగులు వెంబడించారు. తనను అనుమానాస్పదంగా అనుసరిస్తున్నారని గ్రహించిన రషీద్ అక్కడి నుంచి పరుగెత్తేందుకు ప్రయత్నించగా, దుండగులు అతనిపై కాల్పులు జరిపి నగదు లూటీ చేశారు.ఈ ఘటనలో రషీద్ కాలికి గాయమవగా, అతడిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై సమాచారం అందుకున్న సుల్తాన్ బజార్ పోలీసులు తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను విశ్లేషించారు.సీసీ కెమెరాల ఆధారంగా నిందితుల కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు వారు ఉత్తర్ ప్రదేశ్‌కు పారిపోయినట్లు గుర్తించారు. అనంతరం ప్రత్యేక బృందాలను పంపించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను నగరానికి తీసుకొచ్చి విచారణ చేపట్టేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కేసులో మరికొందరు వ్యక్తుల ప్రమేయం ఉండే అవకాశముందని పోలీసులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతుండగా పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. నగరంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు కూడా పోలీసు వర్గాలు వెల్లడించాయి.

# పసుపుతో నిండిపోయిన మార్కెట్ యార్డు...

### స్థలం లేక రైతుల ఆవేదన....

### వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్...



నిజామాబాద్//ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు ఈ సీజన్‌లో పసుపు భారీగా పోటెత్తడంతో యార్డు ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. రైతులు తమ పంటను అమ్మేందుకు పెద్దఎత్తున తరలివస్తుండగా, పసుపు కుప్పలు వేసేందుకు కూడా స్థలం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యార్డు అంతటా పసుపు సంచులు, కుప్పలతో నిండి పోవడంతో లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాలు కూడా అస్తవ్యస్తంగా మారాయి. దీనితో అధికారులు తాత్కాలికంగా మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.పసుపు దిగుబడి ఈ ఏడాది విస్తారంగా రావడం ఒకవైపు ఆనందకరం అయినా, సరైన నిల్వ సదుపాయాలు లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఇటీవల కురిసిన అకాల వర్షాలు రైతుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. ఇప్పటికే పంట కోయించి యార్డుకు తీసుకొచ్చిన రైతులు, వర్షం వల్ల పసుపు నాణ్యత దెబ్బతింటుందేమోనన్న భయంతో రాత్రింబవళ్లు కాపలా కాస్తున్నారు. టార్పాలిన్ కవర్లు వేసినా, అవి సరిపోకపోవడం వల్ల పంట తడిసి నష్టపోయే పరిస్థితి నెలకొంది.మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిల్వ సదుపాయాలు తక్కువగా ఉండటం, సరైన షెడ్లు లేకపోవడం రైతులకు మరింత భారంగా మారింది. పసుపు సంచులను వరుసగా పేర్చేందుకు కూడా స్థలం లేకపోవడంతో కొంతమంది రైతులు రోడ్ల పక్కనే, యార్డు బయట ఖాళీ ప్రదేశాల్లో తమ పంటను నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది భద్రతా పరంగా కూడా ప్రమాదకరమని రైతులు చెబుతున్నారు. ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే తమ కష్టార్జిత పంట నష్టం చవిచూడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు ధరలు సైతం స్థిరంగా లేకపోవడం రైతులకు మరో దెబ్బగా మారింది. సరైన ధర లభిస్తుందా లేదా అన్న అనిశ్చితి మధ్య పంటను యార్డుకు తీసుకురావడం, అక్కడ నిల్వ సదుపాయం లేక ఇబ్బందులు పడటం రైతుల మనోస్థితిని దెబ్బతీస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కనీస మద్దతు ధరపై కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తేనే యార్డులో ఉన్న పసుపు నిల్వలు తగ్గి, కొత్తగా వచ్చే పంటకు స్థలం దొరుకుతుందని వారు సూచిస్తున్నారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, గత కొద్ది రోజులుగా యార్డులో పసుపు రాక పెరిగిపోవడంతో అధికారులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సెలవు ప్రకటించాల్సి వచ్చింది. అయితే ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమేనని, అసలు సమస్య కొనుగోళ్లు ప్రారంభించక పోవడమేనని రైతులు అంటున్నారు. పసుపు నిల్వలు రోజురోజుకూ పెరుగుతుండగా, వర్షాలు పడితే భారీ నష్టం సంభవించే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక గోదాములు ఏర్పాటు చేయాలని, అదనపు షెడ్లు నిర్మించాలని, అలాగే కొనుగోలు కేంద్రాలను పెంచాలని రైతులు కోరుతున్నారు. ప్రతి రైతు పంటను త్వరితగతిన తూకం వేసి కొనుగోలు చేస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అంటున్నారు. పసుపు సాగు కోసం పెట్టుబడులు భారీగా పెట్టిన రైతులు, ఇప్పుడు సరైన ధర కూడా రాకపోతే తీవ్ర నష్టాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యవసర చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల నుంచి పంటను రక్షించేలా తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మార్కెట్ యార్డులో ఏర్పడిన ఈ పరిస్థితి రైతుల కష్టాలను ప్రతిబింబిస్తోందని, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. నిజామాబాద్ జిల్లా రైతుల జీవనాధారం అయిన పసుపు పంటను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించి, నిల్వ సదుపాయాలు పెంచి, వర్షాల నుంచి రక్షణ చర్యలు చేపడితేనే రైతులకు ఉపశమనం లభిస్తుందని స్థానిక రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుతం యార్డులో నెలకొన్న ఈ దయనీయ పరిస్థితి పట్ల ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని జిల్లావ్యాప్తంగా డిమాండ్ వెల్లువెత్తుతోంది.

## కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది....

### కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పేదల గుడిసెలు కూలుస్తున్నారో అర్థం కావడం లేదు...



ఖమ్మం//ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని వెలుగుమట్లలో ఉన్న 62 ఎకరాల భూదాన్ భూములపై నివసిస్తున్న సుమారు 2,000 మంది పేదలను కొంతమంది కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా ఖాళీ చేయిస్తోందని అడ్వొకేట్ సుగుణ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు 15 సంవత్సరాల క్రితం భూదాన్ భూములను పేదలకు పంపిణీ చేసి వారికి పట్టాలు కూడా ఇచ్చారని తెలిపారు. ఆ భూములపై నివసించే హక్కు వారికి చట్టపరంగా ఉందని స్పష్టం చేశారు. అంతే కాకుండా, హైకోర్టు కూడా పేదలకు అనుకూలంగా తీర్పు ఇచ్చి, వారి నివాస హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వానికి సూచించిందని గుర్తు చేశారు.పేదలపై ఎలాంటి బలవంతపు ఖాళీ చర్యలు తీసుకోవద్దని, వారికి నీటి సౌకర్యం, విద్యుత్, పాఠశాల వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ప్రభుత్వం వాటిని పక్కనబెట్టి ఏకపక్షంగా గుడిసెలను కూల్చి వేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే అక్కడ నివసిస్తున్న కుటుంబాలు దశాబ్దకాలంగా స్థిరపడి జీవనం సాగిస్తున్నాయని, పిల్లలు చదువులు కొనసాగిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో వారిని బలవంతంగా వెళ్లగొట్టడం మానవతా విరుద్ధమని ఆయన అన్నారు. పేదల పట్ల ప్రభుత్వం సహానుభూతితో వ్యవహరించి, తక్షణమే ఖాళీ చేయింపు చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఇదే సమయంలో, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం పేదలను బలవంతంగా తొలగించడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధ చర్యగా పేర్కొంటూ దీనిపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని అడ్వొకేట్ సుగుణ రావు కోరారు.భూదాన్ భూములపై నివసిస్తున్న పేదలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించి, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందించాలనే డిమాండ్లు స్థానికంగా మరింతగా ఉద్ధృతమవుతున్నాయి. ఈ ఘటనపై ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది

## సిరిసిల్లలో అమానవీయ ఘటన...

### రోడ్డుపైనే వృద్ధురాలి మృతదేహం..



రాజన్న సిరిసిల్ల//ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్ల పట్టణంలోని కార్మిక క్షేత్రంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని మార్కండేయ వీధిలో నివసిస్తున్న మామిడాల వీరమ్మ (80) అనే వృద్ధురాలు ఉదయం మృతి చెందగా, ఇంటి యజమాని నిర్దయగా వ్యవహరించి మృతదేహాన్ని ఇంట్లోకి అనుమతించకపోవడంతో రోడ్డుపైనే ఉంచాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఘటనతో కాలనీ వాసులు, స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు.సమాచారం ప్రకారం, మామిడాల వీరమ్మ తన చిన్న కొడుకు బాలరాజుతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తోంది. బాలరాజు సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్కులో కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరమ్మ పెద్ద కొడుకు పాండు గతంలోనే మృతి చెందగా, భర్త విశ్వనాథం కూడా చనిపోయాడు.బాలరాజు తన భార్యతో వేరుగా ఉంటూ వృద్ధ తల్లిని చూసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం వీరమ్మ తీవ్ర అస్వస్థతకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం ఇంటి యజమానికి తెలియజేయగా మృత దేహాన్ని ఇంట్లో ఉంచుకోవడానికి అనుమతించలేదు. దీంతో చేసేదేమీ లేక బాలరాజు రోడ్డుపైనే ఓ బల్లపై మృతదేహాన్ని ఉంచాడు. నిరుపేద నేత కుటుంబం కావడంతో అంత్రక్రియలు నిర్వహించేందుకు కూడా డబ్బుల్లేవని బాలరాజు విలపించాడు.రోడ్డుపైనే వృద్ధురాలి మృతదేహం, బంధువుల రోదనలు, కుటుంబ సభ్యుల దైన్య స్థితిని చూసి కాలనీవాసులు చలించిపోయారు. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ కౌన్సిలర్ అడిచెర్ల రూప సాయికుమార్ వెంటనే అక్కడికి చేరుకుని వృద్ధురాలికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్రక్రియలను తామే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అద్దె ఇంటి యజమాని వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.ఈ అమానవీయ ఘటన సిరిసిల్లలో చర్చనీయాంశంగా మారింది. నిరుపేద కార్మిక కుటుంబాల పరిస్థితి, మానవీయ విలువలు క్షీణిస్తున్నాయనే భావనను ఈ సంఘటన మరోసారి బహిర్గతం చేసింది.

## యాదగిరిగుట్టలో కనులపండువగా బ్రహ్మోత్సవాలు...



యాదాద్రి/ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు భక్తజన సమూహాల నడుమ అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారికి జగన్మోహిని అలంకార సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం నిండా భక్తుల రద్దీ కనిపించగా, ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇవాళ రాత్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి అశ్వవాహన సేవ నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సేవను వీక్షించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరానున్నారు. ప్రధాన ఆలయ తూర్పు మాడవీధుల్లో ఈ రాత్రి ఎదుర్కోలు ఉత్సవం కూడా నిర్వహించనున్నారు.మంగళవారం నుండి విశేష ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణంతో కళకళలాడుతున్నాయి. రేపు యాదగిరీశుడి తిరు కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మతో పాటు ఆలయ అధికారులు, వేదపండితులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వర్గాలు తెలియజేశాయి.

### రైతు భరోసా విడుదలలో

## ఆలస్యం పై బీఆర్ఎస్ ఆగ్రహం....




ఖమ్మం//ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : యాసంగి పంటల సాగు చేసి నెలలు గడిచినా ఇప్పటి వరకు రైతు భరోసా నిధులను విడుదల చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, యాసంగి వరి నాట్లు పూర్తయి ఎన్నో రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం చేయడం తీవ్రంగా అభ్యంతరకరమన్నారు. పంటల సాగు ఖర్చులు పెరిగిపోతున్న ఈసమయంలో రైతులకు ఆర్థికంగా ఊరటనిచ్చే రైతు భరోసా నిధులు అందకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం వ్యవసాయ పనులన్నీ పూర్తి చేసి, దిగుబడుల కోసం ఎదురు చూస్తున్న రైతులు అప్పుల భారంతో కుంగిపోతున్నారని గిరిబాబు తెలిపారు. రైతులకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికైనా తన బాధ్యతను గుర్తించి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం చేతల్లో మాత్రం రైతులకు ఎటువంటి ఉపశమనం కల్పించలేకపోతున్నదని విమర్శించారు.రైతులకు ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేసి, ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని గిరిబాబు కోరారు. రైతుల పక్షపాతిగా నిలుస్తామని చెప్పుకునే ప్రభుత్వానికి రైతుల సమస్యలపై కనీస స్పృహ లేదని ఆయన అన్నారు. వరి పంట సాగులో పెట్టిన ఖర్చులు తిరిగి రాకపోతే రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గిరిబాబు హెచ్చరించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, వారి కష్టాలను తగ్గించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలోని జూలూరుపాడు మండలంతో పాటు వైరా నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రైతులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కొనసాగితే రైతుల ఆగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, వ్యవసాయ రంగానికి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని రైతు సంఘాలు అభిప్రాయ పడుతున్నాయి.యాసంగి సీజన్ కీలక దశలో ఉన్న ఈ సమయంలో రైతు భరోసా నిధుల విడుదల రైతులకు ఆర్థికంగా బలాన్నిచ్చే అంశమని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాలు, రాజకీయ నాయకులు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించక పోతే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ధర్మారంలో పసిపాప మృతిపై రజక సంఘం ఆందోళన....




ధర్మారం//ఫిబ్రవరి 24 (ఆకాంక్ష) : ధర్మారం మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు మంగళవారం నిరసనకు దిగారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో అగ్రవర్ణాల దాడిలో రెండు నెలల పసిపాప మరణించడాన్ని ఖండిస్తూ ఈ ఆందోళన చేపట్టారు.స్థానిక పాత బస్టాండ్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నినాదాలతో ముందుకు సాగిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఇటీవల కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతర సందర్భంగా ఆలయంలోకి టికెట్ లేకుండా ప్రవేశించారనే నెపంతో రజకులపై అగ్రవర్ణాల వారు దాడి చేశారని ఆరోపించారు. ఆ దాడిలో రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఇది అగ్రవర్ణాల దౌర్జన్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన శిక్ష విధించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రజక సంఘం నాయకులు స్థానిక తహసీల్దార్ డి. శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు అర్ధవెల్లి రాము, కాలువ నర్సింగం, నేరెళ్ల లింగయ్యతో పాటు అంబేద్కర్ సంఘం నాయకుడు దేవి రాజలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా లింగాపూర్‌లో అరుదైన కవలల వివాహం...



నిజామాబాద్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** నిజామాబాద్ జిల్లాలో అరుదైన మరియు విశేషమైన ఘటన చోటు చేసుకుంది. ఇద్దరు మగ కవలలు ఇద్దరు ఆడ కవలలను ఒకే ముహూర్తంలో వివాహం చేసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతర్జాతీయ కవలల దినోత్సవం రోజున జరిగిన ఈ వివాహం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.కామారెడ్డి జిల్లా కేంద్ర శివారు లింగాపూర్‌లోని ఓ కల్యాణ మండపంలో ఈ అరుదైన వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఘన్‌పూర్ గ్రామానికి చెందిన దుంపటి విజయ్‌కుమార్, వినయ్‌కుమార్‌లు కవల సోదరులు. వీరికి ఇదే జిల్లా తాడ్వాయి మండలం దేమీకలాన్ గ్రామానికి చెందిన కవల సోదరీమణులు కుమ్మరి కీర్తన, కీర్తిలతో పెద్దలు వివాహం నిశ్చయించారు.పెద్దల సమక్షంలో, బంధుమిత్రుల మధ్య వేద మంత్రాల నడుమ ఒకే వేదికపై ఒకే ముహూర్తంలో రెండు జంటలు ఒక్కటయ్యాయి. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేదిక వద్ద సందడి నెలకొని, కవలల పెళ్లి చూడటానికి వచ్చిన వారితో కళకళలాడింది.నూతన దంపతులు విజయ్‌కుమార్–కీర్తన, వినయ్‌కుమార్–కీర్తి ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన కవల సోదరులు, కవల సోదరీమణులతో వివాహం చేసుకోవడం చాలా అరుదుగా జరుగుతుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ వివాహం జిల్లా వ్యాప్తంగా విశేషంగా చర్చనీయాంశమైంది.

## మెదక్ జిల్లాలో నిరుపేదలకు ఆర్థిక భరోసా....

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...



మెదక్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** నిరుపేద ప్రజల ఆర్థిక సమస్యలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మెదక్ జిల్లాలో పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం గొప్ప ఊరట కలిగించింది.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు రూ.2 లక్షల విలువైన ఎల్‌ఓసిని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన ఠాకూర్ పద్మాబాయ్ కుటుంబ సభ్యుడు వికాస్ సింగ్‌కు అందజేశారు. పద్మాబాయ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య సమస్యల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బీజేపీ అధ్యక్షుడు కొత్తకాపు జగన్ రెడ్డి, రమణ సింగ్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు మద్దతు తెలిపారు.ఇదే సందర్భంగా నర్సాపూర్ నియోజక వర్గంలోని కౌడిపల్లి మండల కేంద్రానికి



చెందిన కుమ్మరి సుమలతకు రూ.53 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందని, అవసరమైన వారికి వేగంగా సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె వెల్లడించారు. జిల్లాలో మరిన్ని అర్హులైన కుటుంబాలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు.

## కుమ్మెర గ్రామంలో పెత్తందార్ల దాడులపై సీపీఎం ఆగ్రహం...

### దిష్టిబొమ్మ దగ్ధం, నిందితుల అరెస్టుకు డిమాండ్...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో దళిత రజక కుటుంబంపై జరిగిన దారుణ దాడిని నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీపురం చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. గ్రామంలో పెత్తందార్ల దాడులు, దౌర్జన్యాలను ఖండిస్తూ పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ ఫిబ్రవరి 18న జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం విషాదకరమని, సంఘటనకు ఆరు రోజులు గడిచినా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటివరకు కేవలం ముగ్గురు నిందితులను మాత్రమే అరెస్టు చేయడం ద్వారా మిగతా నిందితులను వదిలివేయడం ప్రజా పాలనలో పెత్తందార్లకు ప్రోత్సాహం ఇచ్చినట్లేనని ఆరోపించారు.నాగర్ కర్నూల్ ఎంపీ, ఎమ్మెల్యేలు మరియు జిల్లా అధికారులు వెంటనే కుమ్మెర గ్రామాన్ని సందర్శించి గ్రామ సభ నిర్వహించాలని, గ్రామంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగం, రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు పొదిలి రామయ్య, తారా సింగ్, నాగపూర్ మధు, అంతటి కాశన్న, సురేష్, కుర్మయ్య, వెంకటేష్, కొత్త మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటన బాధిత కుటుంబాన్ని పరామర్శించనున్న కేటీఆర్



నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ మండలంలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దారుణ దాడిలో 2 నెలల పసిపాప మరణించిన కుటుంబాన్ని పరామర్శించేందుకు బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు నాగర్ కర్నూల్‌కి రానున్నారు.ఈ సందర్శనలో భాగంగా, నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని టౌన్ మరియు అన్ని మండలాల గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ సానుభూతి తెలియజేయాలని పార్టీ శ్రేణులు కోరారు.పార్టీ సీనియర్ నేతలు ఈ సందర్శన సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరై ప్రజా మద్దతు చూపించాలని సూచించారు. ఈ సందర్శనకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయని, స్థానిక నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ పరామర్శ ఈ ప్రాంత ప్రజల్లో నిరసనకు, కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించడానికి బలమైన సంకేతంగా భావిస్తున్నారు.

## రామగుండంలో కరెంట్ నిలిపి రిగ్గింగ్ చేసిన ఎన్నికలను రద్దు చేయాలి...

### సీసీ కెమెరా విజువల్స్ బహిరంగంగాద విడుదల చేయాలని డిమాండ్...

### గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల వద్దకు కాకుండా ఓడిన బీఆర్ఎస్ అభ్యర్థుల వద్దకు ప్రజల మద్దతు...

### ఎన్నికల్లో అవినీతి, అరాచక విధానాలకు చెక్ పెట్టాలని బీఆర్ఎస్ పిలుపు...

### తిరిగి ఎన్నికలు నిర్వహించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి...

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నగర పాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల నిర్వహించిన కార్పొరేటర్ ఎన్నికలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. ఈ ఎన్నికలను ఎన్నికల కమిషన్ రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో అధికార పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ భారీగా అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన మీడియా సమావేశంలో కోరుకంటి చందర్ మాట్లాడుతూ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా పాదదళం చేసినట్లు ఆరోపించారు. అధికార కాంగ్రెస్ పార్టీ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి ఎన్నికల్లో రిగ్గింగ్‌కు పాల్పడిందని, బ్యాలెట్ బాక్సులను మార్చడమే కాకుండా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు మళ్లించిందని తీవ్ర ఆరోపణలు చేశారు.ఎన్నికల సమయంలో విద్యుత్ సరఫరాను ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి, ఆ సమయంలో బ్యాలెట్ బాక్సులను మారుస్తూ అక్రమాలకు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల రోజు కరెంట్ పోయిన సమయంలో సీసీ కెమెరాల దృశ్యాలను పూర్తిగా ప్రజల ముందుకు తేవాలని డిమాండ్ చేశారు. బ్యాలెట్ బాక్సులను ఎంతసేపు ఎక్కడ ఉంచారో, ఎవరెవరు వాటిని హ్యాండిల్ చేశారో పూర్తి వివరాలతో వీడియోలను విడుదల చేయాలని కోరారు.ఈ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలను బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. ఓటర్లను ప్రభావితం చేయడం, పోలింగ్ కేంద్రాల వద్ద ఒత్తిడి తీసుకురావడం వంటి చర్యల ద్వారా కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను గెలిపించుకుందని అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 43 డివిజన్లలో విస్తృత స్థాయిలో అక్రమాలు జరిగాయని, ఆ అన్ని డివిజన్లలో తిరిగి పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ఫలితాల ప్రకటన సమయంలో అనుమానాస్పద పరిస్థితులు చోటుచేసుకున్నాయని కోరుకంటి చందర్ అన్నారు. బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేసిన తర్వాత ఏ బాక్స్ తెరిచినా కాంగ్రెస్ పార్టీ గుర్తులతో కూడిన ఓట్లే ఎక్కువగా రావడం ప్రజల్లో అనుమానాలకు తావిచ్చిందన్నారు. వాస్తవానికి ప్రజలు భారీగా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లు తమకు తెలిసిందని, కానీ ఫలితాలు అందుకు విరుద్ధంగా రావడం ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని దెబ్బతీసిందని అన్నారు. ప్రజల స్పందన కూడా ఈ ఫలితాలపై స్పష్టంగా కనిపించిందని ఆయన పేర్కొన్నారు. గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల వద్దకు వెళ్లకుండా ఓడిన బీఆర్ఎస్ అభ్యర్థుల వద్దకు ప్రజలు భారీగా తరలివచ్చి వారికి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. ఇది ఎన్నికల్లో జరిగిన అక్రమాలకు ప్రత్యక్ష సాక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు నిజమైన ఫలితాలు రావాలని కోరుకుంటున్నారని, అందుకే తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.నిజాయితీగా ఎన్నికలు నిర్వహించామని కాంగ్రెస్ పార్టీకి నమ్మకం ఉంటే రీపోలింగ్‌కు అంగీకరించాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఈ విషయంపై వెంటనే స్పందించి విచారణ చేపట్టి ఎన్నికలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని కోరారు. పెద్దపల్లి కలెక్టర్ నిష్పక్షపాతంగా వ్యవహరించి పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఎన్నికలపై తమకు ఉన్న అనుమానాలన్నింటినీ ఎన్నికల కమిషన్ ముందు ఉంచుతామని, త్వరలోనే కమిషన్‌ను కలిసి తమ అభ్యంతరాలను వివరించనున్నట్లు కోరుకంటి చందర్ వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఈ ఎన్నికలలో జరిగిన అవకతవకలను వెలికితీయడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. అధికార దుర్వినియోగం, అరాచక పాలన, గుండాయిజం ద్వారా ఎన్నికల్లో



గెలవాలనే విధానానికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, నాయకులు నారాయణదాస్ మారుతి సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై వచ్చిన ఈ ఆరోపణలు జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల కమిషన్, జిల్లా యంత్రాంగం ఈ అంశంపై ఎలా స్పందిస్తాయో వేచిచూడాల్సి ఉంది.

## రైతు భరోసా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది...

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి...



హైదరాబాద్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** రైతులకు హామీ ఇచ్చిన రైతుభరోసా అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు , రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోతే తాము దివానాగాళ్లమా అని ప్రశ్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇప్పుడు అదే మాటను తమమీదే వర్తింపజేసుకుంటున్నట్లుగా ఉందని ఆయన విమర్శించారు.ఈ విషయమై మంగళవారం మీడియాతో మాట్లాడిన వై.సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ స్వభావం ఏంటో ముందే తెలుసు కాబట్టే వారు అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం అంటారని తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఎన్నికల సమయంలోనే స్పష్టంగా హెచ్చరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదే మార్గంలో నడుస్తోందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ ఆ హామీ నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. రూ.15 వేలు కాకపోయినా కనీసం కేసీఆర్ ఇచ్చినట్టుగా రూ.10 వేలు కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఐదు సార్లు రైతుభరోసా ఇవ్వాల్సి ఉండగా కేవలం ఒకసారి మాత్రమే ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు చెల్లించారని తెలిపారు.2023–24 యాసంగి పంటల కోసం కేసీఆర్ ప్రభుత్వం ముందుగానే నిధులు సమకూర్చి పెట్టి వెళ్లిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిధులను రైతులకు కాకుండా కాంట్రాక్టర్లకు మళ్లించిందని ఆరోపించారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధును మే నెల వరకు వాయిదా వేసి లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అప్పుడే విడుదల చేశారని విమర్శించారు.2024 వానాకాలం సీజన్‌లో రైతుభరోసాను పూర్తిగా ఎగ్గొట్టారని, 2024–25 యాసంగిలో మూడెకరాల వరకు మాత్రమే ఇచ్చి మిగతా రైతులను నిర్లక్ష్యం చేశారని వై.సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఆ తర్వాత 2025 వానాకాలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే తొలిసారి రైతుభరోసా ఇచ్చారని అన్నారు.ప్రస్తుతం యాసంగి పంటల సీజన్‌కు వస్తే మళ్లీ రైతుభరోసా ఇవ్వకుండా ప్రభుత్వం తప్పించుకుంటోందని, శాటిలైట్ సర్వే పేరుతో కొత్త నిబంధనలు పెట్టి సాగు చేసిన వారికి మాత్రమే ఇవ్వాలని నిబంధనలు పెట్టడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే హామీలను విస్మరిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం పథకాలను వాడుకుంటోందని, వెంటనే పెండింగ్ రైతుభరోసా మొత్తాన్ని విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అవుట్‌డోర్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీపై హోర్డింగ్ యజమానుల అభ్యంతరాలను వినాలి...

### తెలంగాణ ప్రభుత్వాన్నికి హైకోర్టు ఆదేశం....



హైదరాబాద్//ఫిబ్రవరి 24 ఆకాంక్ష : తెలంగాణా హైకోర్ట్ ఔూ. చీశ్. 5442 శీట 2026 కేసులో 20.02.2026 తేదీన ఇచ్చిన ఆదేశాల మేరకు, ప్రతిపాదిత నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీపై సంబంధిత స్టేక్‌హోల్డర్ల అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, అందరికీ వాదనలు వినిపించే అవకాశం కల్పించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తరఫున ఈ కేసును అడ్వకేట్లు వి. రూపేష్ కుమార్ రెడ్డి మరియు జి. సాయికృష్ణ వాదించారు. హోర్డింగ్ యజమానుల సమర్పించిన ప్రతినిధిత్వాలను పరిగణనలోకి తీసుకుని పాలసీని ఖరారు చేయాలని గౌరవనీయ న్యాయస్థానం రిట్ పిటిషన్‌ను పరిష్కరించింది.ఇంతకుముందు 20.04.2020 తేదీన జారీ చేసిన +.ూ. వీం. చీశ్. 68 అనంతరం, 2,600కు పైగా రూఫ్‌టాప్ హోర్డింగ్స్/యూనిపోల్స్ తొలగించబడ్డాయి. దీనివల్ల సుమారు 209 చిన్న, మధ్యతరహా సంస్థలు మూతపడగా, ప్రింటర్లు, ఫ్యాబ్రికేటర్లు, భవన యజమానులు సహా దాదాపు ఒక లక్షమంది అనుబంధ కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడింది. కేవలం 23 పెద్ద కంపెనీలకే సడలింపులు ఇచ్చినట్లు సమాచారం ఉండగా, అనేక చిన్న, మధ్యతరహా ఏజెన్సీలు సమీప మున్సిపాలిటీలకు మారాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆ ప్రాంతాలు కూడా గ్రేటర్ హైదరాబద్ మునిసిపల్ కార్పోర్వేషణ్ పరిధిలోకి విలీనం కావడంతో మళ్లీ అదే పరిమితులు అమలవుతున్నాయి.అసోసియేషన్, పూర్వం జేఎన్టియు సూచించిన మార్గదర్శకాల మేరకు కఠిన భద్రతా ప్రమాణాల కింద రూఫ్‌టాప్ హోర్డింగ్స్‌కు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేషన్, విండ్ లోడ్ అనుసరణ, నిర్దిష్ట కాల వ్యవధిలో తనిఖీలు, బీమా కవరేజ్ వంటి అంశాలు ఉన్నాయి. ఈ మేరకు వివరణాత్మక ఇంజినీరింగ్ డిజైన్లు మరియు సాంకేతిక నివేదికలు ఇప్పటికే హీూ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి మరియు అదనపు కమిషనర్ (అడ్వర్టైజ్‌మెంట్స్) కి సమర్పించబడ్డాయి. గౌరవనీయ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో, హోర్డింగ్ యజమానుల అసోసియేషన్ సమర్పించిన అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఎటువంటి తుది నిర్ణయం తీసుకోరాదని, సరైన వాదనలు వినిపించే అవకాశం కల్పించి, సముచితమైన కారణాలతో కూడిన ఉత్తర్వులు జారీ చేయాలని అసోసియేషన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.

## నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనపై బీసీ కమిషన్ ఆగ్రహం...

### బడుగు, బలహీన వర్గాలపై దాడులు జరిగితే కఠిన చర్యలు...చైర్మన్ నిరంజన్



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 24 **ఆకాంక్ష :** రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలపై దాడులు జరిగితే వాటిని తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జరిగిన ఘటనలో రెండు నెలల చిన్నారి బలైపోవడం అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, టీ. సురేందర్, బాలలక్ష్మి తదితరులతో కలిసి చైర్మన్ నిరంజన్ గ్రామాన్ని సందర్శించారు. ఘటన జరిగిన దేవాలయ ప్రదేశాన్ని పరిశీలించి, సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు, సిబ్బందితో చర్చించి తెలుసుకున్నారు. ఘటన సమయంలో హోంగార్డు చిత్రీకరించిన వీడియోను డీఎస్పీ బురి శ్రీనివాసులు కమిషన్ చైర్మన్‌కు చూపించారు. అనంతరం చిన్నారి సమాధిని సందర్శించి పూలు ఉంచి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనికలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ మల్లన్న జాతరకు సుమారు 10 వేల మంది భక్తులు వచ్చారని అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. కుమ్మెర ఘటనను రాష్ట్ర బీసీ కమిషన్ అత్యంత ప్రాధాన్యంగా తీసుకుందని, జిల్లా కలెక్టర్, ఎస్పీ, దేవాదాయ శాఖ నుండి పూర్తి స్థాయి నివేదికను కోరినట్లు వెల్లడించారు. నివేదికలు అందిన వెంటనే ప్రభుత్వానికి సమగ్ర నివేదికను పంపనున్నట్లు చెప్పారు.బడుగు, బలహీన వర్గాల హక్కులను రక్షించడం కమిషన్ బాధ్యత అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా రాష్ట్ర బీసీ కమిషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దోషులు ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షించాల్సిందేనని, పోలీసులు పారదర్శకంగా దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీయాలని సూచించారు. కులవివక్షకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకొని సమాజంలో సమానత్వ భావన పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గత మూడు రోజులుగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను రాష్ట్ర బీసీ కమిషన్‌కు వివరించారు.